



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 3 డిసెంబర్ 2023 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 42
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ షష్ఠి రా.6.23, ఆశ్లేష రా.9.24 వర్జ్యం. ఉ.9.07 నుంచి 10.52 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం మ.3.56 నుంచి 4.40 వరకు



# నేడే తేలనున్న పార్టీల భవితవ్యం

● సర్వం సిద్ధం ● బ్యాలట్ బాక్సుల్లో భవితవ్యం ● నేడే ఓట్ల లెక్కింపు ● ఫలితాలపై నరాలు తెగే ఉత్కంఠ ● ఉదయం 8 గంటలకే లెక్కింపు ప్రారంభం ● మూడంచెల భారీ భద్రత ● రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు ● ఈసారి పెరిగిన పోస్టల్ బ్యాలట్ల సంఖ్య ● ఉదయం 10:30 గంటలకే తొలి ఫలితం








తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల మూడో తేదీన ఆదివారం ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.నిర్ణీత సమయం అయిన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు ఆ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడం జరిగింది.మూడంచెల భద్రత మధ్య ఓట్ల లెక్కింపు జరగనుంది.అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరగకపోగా, పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపుకు సంబంధించి ముమ్మరంగా ఏర్పాట్లు కాగా, మరోవైపు తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పలు జాగ్రత్తలు తీసుకున్నారు.తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరిగాయి. ఈ పోలింగ్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఆదివారం డిసెంబర్ మూడో తేదీన జరగనుందని ఎన్నికల సంఘం ముందే ప్రకటించింది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మూఢంచెల భద్రతను అమలు చేస్తున్నట్లుగా ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు.

3 లో

## సూర్యుడికి మరింత చేరువగా ఉపగ్రహం


6 లో


● ఆదిత్య ఎల్1 ప్రయాణంలో మరో మైలురాయి ● సౌర గాలులను రికార్డ్ చేసిన ఉపగ్రహం ● జనవరి 7 నాటికి ఎల్1 పాయింట్‌కు మిషన్

## సహనాన్ని పరీక్షించకండి


3 లో

● రాజ్యాధికారంలో వాటా ఇవ్వరా? ● ప్రజాస్వామ్య దేశంలో ఎందుకు ఇంత స్వార్థం? ● దేశ జనాభాలో 56 శాతం బీసీలు ● బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

## నెల్లూరుకు తీవ్ర వాయుగుండం


2 లో


● ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం ● నేటికి తుపానుగా మారే అవకాశం ● ఏపీ తీరానికి చేరువగా వస్తున్న తుపాను

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### కాంగ్రెస్ అభ్యర్థుల కోసం
## రంగంలోకి ఏఐసీసీ పెద్దలు


● వ్యూహానికి సరైన వ్యూహం ● ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ప్రయత్నం ● రంగంలోకి దిగిన డీకే శివకుమార్


3 లో

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం నాడు కౌటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నది. కాగా ఈ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల ను సీఎం కేసీఆర్ రచించిన వ్యూహం నుంచి కాపాడుకోవడానికి ఏఐసీసీ పలు ప్రణాళికలను రూపొందించింది.

### కృష్ణా జలాలపై కేంద్రం
## వీడియో కాన్ఫరెన్స్

● హాజరైన ఏపీ సీఎస్ ● నాగార్జున సాగర్ వివాదం పరిష్కారానికి కేంద్రం ప్రయత్నాలు ● నిన్న జల శక్తి శాఖ వీడియో కాన్ఫరెన్స్ ● తెలంగాణ ప్రభుత్వం నీటిని విచక్షణ రహితంగా వాడుతోందన్న ఏపీ సీఎస్


6 లో

నాగార్జున సాగర్ ప్రాజెక్టు వివాదం నేపథ్యంలో కేంద్రం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి, కేఆర్ఎంబీ అధికారులు నిర్వహించిన ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి హాజరయ్యారు. సీఎస్ జవహర్ రెడ్డి ఏపీ తరఫున పలు అంశాలను జల శక్తి శాఖకు వివరించారు. కృష్ణా జలాల పంపిణీ, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై ఆయన వివరణ ఇచ్చారు. విద్యుదుత్పత్తి కోసం తెలంగాణ ప్రభుత్వం నీటిని విచక్షణ రహితంగా వాడుతోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి వాడకానికి తెలంగాణ ప్రభుత్వానికి ఒక పరిమితి అంటూ లేకుండా పోయిందని కేంద్రానికి జవహర్ రెడ్డి వివరించారు. శ్రీశైలం డ్యామ్ నుంచి విద్యుదుత్పత్తి కోసం విడుదల చేసిన నీటిని మళ్లీ నాగార్జున సాగర్ నుంచి సాగుకు వాడుకుంటున్నారని ఆయన తెలిపారు.

## అంతా ఇంతే!




తెలంగాణ ఎన్నికల ఫలితాల తరువాత మనం అప్రమత్తంగా ఉండాలి సార్

### మళ్లీ జనంలోకి
## చంద్రబాబు

● 10 నుంచి జిల్లాల పర్యటనలు ● ఈలోగా సీఈసీని కలవాలని భావిస్తున్న టీడీపీ అధినేత ● రాజకీయ కార్యకలాపాలు చేపట్టేందుకు చంద్రబాబుకు సుప్రీంకోర్టు అనుమతి


2 లో

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ప్రజల్లోకి వెళ్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టయిన తర్వాత ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. మధ్యంతర బెయిల్ పై విడుదలయిన తర్వాత ఇంటికే పరిమిత మయ్యారు.

### తుపాను పట్ల
## అప్రమత్తంగా ఉండండి

● నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ● రాగల 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం ● నెల్లూరు-మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ● ప్రభావిత జిల్లాల కలెక్టర్లకు సీఎం జగన్ సూచనలు


2 లో

బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్రవాయుగుండం తుపానుగా మారుతున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. తుపాను పరిస్థితులపై అధికారులను అడిగి ముఖ్యమంత్రి వివరాలు తెలుసుకున్నారు.

### తెలుగు ప్రజల ఐక్యతకు
## కట్టుబడి ఉన్నా

● నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు జనసేన జెండా ఎగురవేస్తా ● 2024లో టీడీపీ - జనసేన కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం ● అధికారం చూడని వారికి అధికారం ఇవ్వడమే నిజమైన సాధికారత : పవన్ కల్యాణ్

జనసేనాని పవన్ కల్యాణ్ సమక్షంలో శనివారం పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ వారికి జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు.


2 లో



# రాజ్‌భవన్‌లో ఘనంగా అస్సాం వ్యవస్థాపక దినోత్సవం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : అస్సాం వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం విజయవాడ రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన అస్సాం రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ అస్సాం భారత దేశానికి తూర్పున ఉన్న సెంటినెల్, మంత్రముగ్ధులను చేసేలా సుందరమైన ప్రకృతి సౌందర్యంతో, అందమైన పచ్చదనంతో, కొండలు నదుల తో ఆకట్టుకుంటుందన్నారు. అస్సాం తేయాకు తోటలకు, ఒంటి కొమ్ము గల ఖడ్గమృగాలకు ప్రసిద్ధి చెందిందని, ఆధ్యాత్మిక అనుభవాల అద్భుత ప్రపంచాన్ని అందజేస్తుందన్నారు. ముఖ్యంగా కామాఖ్య దేవాలయం అన్నింటికీ కేంద్రంగా ఉందని ఆయన అన్నారు. దేశంలోని ప్రజలందరి మధ్య బలమైన బంధాన్ని పెంపొందించడంతో పాటు వివిధ రాష్ట్రాలు, కేంద్రాల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడం లక్ష్యంగా 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమంలో భాగంగా అస్సాం రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. ఈ సందర్భంగా అస్సాం గవర్నర్ గులాబ్ చంద్ కటారియా వీడియో సందేశం ప్లే చేశారు. ఆ తర్వాత విట్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ డాక్టర్ తన్మోయ్ దాస్, విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన అనిష్ సర్కార్, వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీకి చెందిన అంతషా దాస్ ప్రసంగాలు జరిగాయి.


# తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

- సహాయక చర్యల్లో ఎలాంటి లోటూ రాకూడదు
- అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్రవాయుగుండం తుపానుగా మారుతున్న దృ్యాఎష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. తుపాను పరిస్థితులపై అధికారులను అడిగి ముఖ్యమంత్రి వివరాలు తెలుసుకున్నారు. ఈనెల 4 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని, అది ఉత్తర దిశగా ప్రయాణించే అవకాశాలు న్నాయని అధికారులు సీఎంకు తెలియజేశారు. తుపాను పరిస్థితులు నేపథ్యంలో అన్నిరకాల చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. సహాయ వునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభావిత జిల్లాల కలెక్టర్లు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. కరెంటు, రవాణా వ్యవస్థలకు అంతరాయాలు ఏర్పడితే వెంటనే వాటిని వునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను ప్రభావం అధికంగా ఉన్న తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట సహాయశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. రక్షిత తాగునీరు, ఆహారం, పాలు శిబిరాల్లో ఏర్పాటు చేసుకోవాలని, ఆరోగ్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు 8 జిల్లాలకు ముందస్తుగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. తిరుపతి జిల్లాకు రూ.2 కోట్లు, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృ్యాఎష్ణా, ప.గో, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలకు రూ.1 కోటి చొప్పున విడుదలచేశారు.

## నెల్లూరుకు 580 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర వాయుగుండం




అమరావతి : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం శనివారం ఉదయానికి తీవ్ర వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఇది నెల్లూరుకు దక్షిణ ఆగ్నేయంగా 580 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రాగల 24 గంటల్లో ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ తుపానుగా బలపడనున్నది. ఇది తుపానుగా మారిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ తీరం వెంబడే పయనిస్తూ మంగళవారం (5న) నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటనున్నది. ఆదివారం నుంచి బుధవారం (6) వరకు ఏపీ కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. 4, 5 తేదీల్లో కోస్తా ంధ్ర, యానాంలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. రాయలసీమ జిల్లాల్లో సోమవారం వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, ఆదివారం కొన్నిచోట్ల అతి భారీ వర్షాలు పడతాయని వివరించింది. కోస్తా జిల్లాల్లో 70 కిమీ నుంచి 100 కిమీ వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ సూచించింది.

## ఫారం-7 గంపగుత్త అప్లికేషన్లు తీసుకోవడానికి వీల్లేదు

అనంతవురం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఓట్లు తొలగించేందుకు ఫారం-7 ద్వారా గంపగుత్త అప్లికేషన్లు తీసుకోవడానికి వీల్లేదని ఈసీ ఇచ్చిన ఆదేశాలు తాము చేస్తున్న పోరాటంపై స్పష్టత ఇచ్చినట్లు అయ్యిందని టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతవురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పయ్యావుల మాట్లాడారు. ఓట్లు తొలగించాలని అధికారులపై వైసీపీ నాయకులు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఓటు ఎక్కడ ఉండాలనేది ఓటరు హక్కు, రెండు ఓట్లు ఉంటే తప్పు అని ఆయన స్పష్టం చేశారు. ఓటమి భయంతోనే ఉరవకొండలో వైసీపీ నేత విశ్వేశ్వర్ రెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వేశ్వర్ రెడ్డి నీతి సూత్రాలు చెబుతుంటే ఆశ్చర్యమేస్తోంది. ఆయన జీవితమంతా బ్లాక్‌మెయిల్ రాజకీయాలే.

# మళ్లీ జనంలోకి టీడీపీ అధినేత చంద్రబాబు

- 10 నుంచి జిల్లాల పర్యటనలు
- ఈలోగా సీఈసీని కలవాలని భావిస్తున్న టీడీపీ అధినేత
- రాజకీయ కార్యకలాపాలు చేపట్టేందుకు చంద్రబాబుకు సుప్రీంకోర్టు అనుమతి



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ప్రజల్లోకి వెళ్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టయిన తర్వాత ఆయన రాజమండ్ర సెంట్రల్ జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. మధ్యంతర బెయిల్ పై విడుదలయిన తర్వాత ఇంటికే పరిమిత మయ్యారు. ఆ తర్వాత ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరయింది. హైకోర్టుతో పాటు, సుప్రీంకోర్టు కూడా ఆయన రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన జనం బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 10 నుంచి జిల్లాల పర్యటనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈలోగా ఢిల్లీకి వెళ్లి సీఈసీని కలవాలని బాబు భావిస్తున్నారు. ఏపీలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై సీఈసీకి ఫిర్యాదు చేసేందుకు ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. డిసెంబర్ 6 నుంచి 8వ తేదీ లోపల కలిసేందుకు తనకు సమయం కేటాయించాలని సీఈసీకి లేఖ రాయనున్నారు.

## రాష్ట్రానికి పూర్వవైభవం తెచ్చే శక్తి ప్రసాదించాలని కోరుకున్నా



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు ప్రజానీకానికి సేవ చేసి రాష్ట్రానికి పూర్వవైభవం తెచ్చే శక్తి ప్రసాదించాలని కనకదుర్గమ్మను వేడుకున్నట్లు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలుగు ప్రజలు సిరి సంపదలతో, ఆనందంగా జీవించేందుకు వారికి సేవ చేసే అవకాశం అమ్మవారు ప్రసాదిస్తారని నమ్ముతున్నానన్నారు. విజయవాడ కనకదుర్గమ్మను సతీసమేతంగా చంద్రబాబు ఇవాళ దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కనకదుర్గమ్మ శక్తి స్వరూపిణి అని అన్నారు. సమాజాన్ని రక్షించి దుష్టుల్ని శిక్షించమని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరమనే తొలుత దైవదర్శనాలు చేస్తున్నానన్నారు. విజయవాడకు వచ్చిన చంద్రబాబుకు ఎంపీ కేశినేని నాని, టీడీపీ నేతలు కేశినేని చిన్ని, జనసేన నేత పోతిన మహేష్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, అశోక్‌బాబు, నేతలు దేవినేని ఉమా మహేశ్వర రావు, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకట్రావు, మాగంటి బాబు, బుద్దా వెంకన్న, బోండా ఉమామహేశ్వరరావు తదితరులు స్వాగతం పలికారు.

# తెలుగు ప్రజల ఐక్యతకు కట్టుబడి ఉన్నా

- నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు జనసేన జెండా ఎగురవేస్తా
- నేను ఏదైనా మాటల్లో చెప్పను... నిలబడి చూపిస్తా
- 2024లో టీడీపీ - జనసేన కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం
- అధికారం చూడని వారికి అధికారం ఇవ్వడమే నిజమైన సాధికారత
- పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన ప్రముఖులు
- మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పలువురు నేతలకు జనసేన కండువాలు కప్పిన పవన్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేనాని పవన్ కల్యాణ్ సమక్షంలో శనివారం పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ వారికి జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలకలవూడి పాపారావు, వ్యాపారవేత్త చిక్కాల దొరబాబు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లారీ ఓనర్ల సంఘం అధ్యక్షుడు, వైసీపీ ట్రేడ్ యూనియన్ నేత దుగ్గన నాగరాజు, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు కలగా పాల్ వురుషోత్తం తదితరులు జనసేన తీర్థం వుచ్చుకున్నారు. వారితో పాటు వారి అనుచరగణం కూడా జనసేనలో చేరింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ పెట్టినప్పుడు మాట మీద నిలబడకపోవడం వల్ల అవమానాలు ఎదుర్కొన్నామని వెల్లడించారు. జనసేన పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా ఆ విషయంలో ప్రజలకు క్షమాపణ చెబుతున్నానని తెలిపారు. తెలుగు ప్రజల ఐక్యతకు కట్టుబడి ఉన్నానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో రాష్ట్ర క్షేమం కోసమే పోటీ చేయలేదని వునరుద్ఘాటించారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు జనసేన జెండా ఎగురవేస్తానని పేర్కొన్నారు. తన ప్రాణం పోతే భావితరాలు పార్టీని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.



ఒకప్పుడు తన దృ్యాఎష్టిలో పడాలని బ్యానర్లు కట్టిన వ్యక్తి ఇవాళ మంత్రి అయ్యారని పవన్ వెల్లడించారు. అధికారంలో ఉన్న వాళ్లు ప్రజల బాగోగులు పట్టించుకోవడంలేదని విమర్శించారు.

**నేను ఏదైనా మాటల్లో చెప్పను..నిలబడి చూపిస్తా :** నేను ఏదైనా మాటల్లో చెప్పనని, నిలబడి చూపిస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన కార్యకర్తలుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, ఎన్ని కష్టాలు ఎదురైనా నిలబడ్డామన్నారు. పవన్ సమక్షంలో శనివారం పలు పార్టీలకు చెందిన నాయకులు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో చేరేందుకు చాలా మంది వస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. నిర్ణయాత్మక శక్తి ఉంటేనే ఏదైనా సార్థకమవుతుంది. విధానాలు రూపొందించే అధికారం రావాలి. బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు వారికే ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ నిధులు వారికే వెళ్లాలి. ఎవరికైతే కేటాయించారో వారికే ఆ నిధులు వెళ్లాలి. ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ పెట్టా. అణగారిన, అధికారం చూడని వర్గాలకు సాధికారత రావాలని పవన్ ఆకాంక్షించారు.

**ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం :** 2024లో తెలుగుదేశం - జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన సమయం లో అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ పెట్టాను. తాను పార్టీని నడపలేనని చాలామంది అన్నారు. 2019 నుంచి ఇతర పార్టీల నుంచి నాయకులను తీసుకుంటే ఇప్పుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసే వాళ్లమని, కానీ ఇతర పార్టీల నుంచి నేను నాయకులను తీసుకోలేదని తెల్చిచెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుంచే దళిత సంఘాలు, బీసీల నాయకులతో తిరిగానని అన్నారు. తెలంగాణలో రెండు ఎన్నికలు గెలిచిన బీఆర్ఎస్ మూడో ఎన్నికలకు వచ్చేసరికి పరిస్థితి మారిపోయిందని చెప్పారు. వెనుకబడిన వర్గాలు నిర్ణయాత్మక శక్తిగా మారాలని పిలువునిచ్చారు. కులాలకు కేటాయించిన నిధులు అ కులాలకు వెళ్లడం లేదన్నారు. అధికారం చూడని వారికి అధికారం ఇవ్వడమే నిజమైన సాధికారత అని తెలిపారు. తాను ఒంటరి తనాన్ని అనుభవించానని అవమానాలు కూడా పడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఇచ్చిన మాట నెలబెట్టుకోలేనేమో అని అనుక్షణం భయపడ్డానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## తప్పుడు కేసులకు భయపడేది లేదు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం లేదని, తప్పుడు కేసులకు భయపడేది లేదని టీడీపీ నేత బీటెక్ రవి స్పష్టం చేశారు. వైసీపీ దౌర్జన్యాలను ప్రజలంతా గమనిస్తున్నారని, సరైన సమయంలో వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఎవరికైనా సమస్య వస్తే పోలీసులకు చెప్పడం సహజం కానీ, పోలీసులే ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే పరిస్థితి ఉంటే ఏం చేయాలని బీటెక్ రవి ప్రశ్నించారు. సీఎం జగన్ తనను నవంబరు 14న పోలీసులతో కిడ్నాప్ చేయించి, చంపించేందుకు కుట్ర చేశారని వులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి ఆరోపించారు. ఇటీవల ఓ కేసులో పోలీసులు తనను అరెస్ట్ చేసిన తీరు దారుణమని అన్నారు. రాజకీయ కక్షలతోనే పోలీసులతో ఇలాంటి దుశ్చర్యకు ఒడిగట్టారని బీటెక్ రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటెక్ రవికి కొన్నిరోజుల కిందటే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తన అరెస్ట్ పై న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు. నన్ను అరెస్ట్ చేసింది విమానాశ్రయం వద్ద జరిగిన ఘటనలో. ఆ వ్యవహారం జరిగి కూడా 10 నెలలు అవుతోంది. నోటీసులు ఇస్తే నేనే లొంగిపోతానని కూడా పోలీసులకు చెప్పాను. కానీ వాళ్లు అదేమీ అవసరం లేదు సర్. ఇది స్టేషన్ బెయిల్ కేసేనని తేలిగ్గా చెప్పారు. నేను పాస్ పోర్టు తీసుకునే సమయంలో ఈ కేసు అడ్డం వచ్చింది. దాంతో కోర్టుకు వెళితే, పోలీసులు కూడా ఇది 353 సెక్షన్ కేసేనని చెప్పారు. ఆ లెక్కన విమానాశ్రయం వద్ద ఘటన సబ్జెక్టే కాదు. సీఎం జగన్ కు మాతో ఇబ్బందిగా ఉంది. ఇటీవలే నియోజకవర్గంలో టీడీపీ ఆఫీసు ప్రారంభించాం. ఇది జగన్ కు ఆగ్రహం తెప్పించింది. దాంతో మమ్మల్ని అడ్డు తొలగించుకునేందుకు పోలీసులను అడ్డంపెట్టుకుని జగన్ పన్నిన ప్లాన్ ఇదని ఆరోపించారు. పోలీసులు నిజంగా చట్టానికి లోబడి నన్ను అరెస్ట్ చేసి ఉంటే కనీసం కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని బీటెక్ రవి అన్నారు. నన్ను అదువులోకి తీసుకున్న తర్వాత నా గన్ మెన్, నా డ్రైవర్, నా మనుషుల సెల్ ఫోన్లు స్విచాఫ్ చేయించి రెండు గంటల పాటు వాహనాల్లోనే కూర్చోబెట్టారని వెల్లడించారు. మనం ఏదైనా సమస్య వస్తే పోలీసుల వద్దకు వెళతాం. కానీ పోలీసులే నన్ను కిడ్నాప్ చేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని బీటెక్ రవి వాపోయారు.

# తెలంగాణ అభ్యర్థనతో జలశక్తి శాఖ కీలక సమావేశం వాయిదా


- 6న నాగార్జున సాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సిఎస్‌లు, ఇతర అధికారులతో కేంద్ర జల శక్తి శాఖ వీడియో సమావేశం

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలు వాటికి అనుబంధంగా ఉన్న ఉమ్మడి నిర్మాణాలను కృ్యాఎష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పగించే ప్రక్రియను కేంద్ర జలశక్తి శాఖ ప్రారంభించనుంది. నాగార్జునసాగర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృ్యాఎత్వంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం వాయిదా పడింది. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున తెలంగాణ అభ్యర్థన మేరకు సమావేశాన్ని ఈ నెల 6కి వాయిదా వేసింది. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు సంబంధించి తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాలపై ఈ నెల 6న మరోసారి చర్చించనున్నారు.

***అప్పటివరకు నీటి విడుదల నిలిపివేత :*** కేంద్ర జలశక్తి శాఖ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు (సీఎస్‌లు), సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీడబ్ల్యూసీ, కృ్యాఎష్ణా బోర్డు ఛైర్మన్‌లు నేరుగా పాల్గొన్నారు. తమ నీటి అవసరాలు, ప్రాజెక్టుల వద్ద పరిస్థితిని ఏపీ అధికారులు వివరించారు. ఏపీ పంపిన ఇండెంట్‌పై ఈ నెల 4న నిర్ణయం తీసుకోవాలని కృ్యాఎష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ను జలశక్తి శాఖ ఆదేశించింది. అప్పటివరకు సాగర్ నుంచి నీటి విడుదల నిలిపివేయాలని ఏపీకి సూచించింది.

***బోర్డుకు అప్పగించే యోచనలో :*** అలాగే నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలు వాటికి అనుబంధంగా ఉన్న ఉమ్మడి నిర్మాణాలను కృ్యాఎష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పగించే ప్రక్రియను కేంద్ర జలశక్తి శాఖ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. గత మూడు రోజులుగా నాగార్జునసాగర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కేఆర్ఎంబీ పర్యవేక్షణలో ప్రాజెక్టులను సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ భద్రత పరిధిలోకి రెండు జలాశయాలను తీసుకురావాలని యోచన చేస్తోంది. జలాశయాల నిర్వహణ మొత్తం కేఆర్ఎంబీకే అప్పగించాలని కేంద్రం ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం.


6న కేంద్ర జలశక్తి శాఖ వీడియో సమావేశం : కృ్యాఎష్ణా జలాల పంపకం వివాద పరిష్కారం మరియు నాగార్జున సాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ,కృ్యాఎష్ణానది నీటి యాజమాన్య బోర్డు ద్వారా నిర్వహణ అంశాలపై ఈనెల 6వ తేదీన కేంద్ర జలశక్తి శాఖ ఏపీ, తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జల వనరుల శాఖ అధికారు లతో కేంద్ర జలశక్తి శాఖ వీడియో సమావేశం నిర్వహించనుంది. ఈ అంశాలపై శనివారం ఢిల్లీ నుండి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ వీడియో సమావేశం నిర్వహించారు. అయితే తెలంగాణా సిఎస్ ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని కోరారని, కావున ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6వ తేదీన వీడియో సమావేశం నిర్వహించి అన్ని అంశాలను కూలంకుషంగా చర్చించి ఈసమస్యను పరిష్కరించేందుకు కృ్యాఎషి చేస్తామని అన్నారు. అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయమనం పాటించాలని కార్యదర్శి ముఖర్జీ సూచించారు. నీటి విడుదలకు సంబంధించి ఎపి ఇచ్చిన ఇండెంటుపై ఈనెల 4వ తేదీ సోమవారం కృ్యాఎష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం





నిర్వహించి నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ కేఆర్ఎంబి చైర్మన్ శివనందన్ కు సూచించారు.అప్పటి వరకూ నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి నీటి విడుదలను ఆపాలని కోరారు. కృ్యాఎష్ణా జలాల పంపకంపై విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణా రాష్ట్రాలకు తగు న్యాయం చేసేందుకు వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం వూర్తిగా కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈనెల 6వ తేదీన అన్ని అంశాలపై చర్చించి వివాద పరిష్కారానికి కృ్యాఎషి చేస్తానని, అప్పటి వరకు ఇరు రాష్ట్రాలు సంయమనం పాటించాలని ఆమె వునరుద్ఘాటించారు. విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణా వ్యవహరించడం రాష్ట్ర తాగునీటి అవసరాలకు నీరు విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని కారణంగానే ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు.

## రాజకీయ లబ్ధి కోసమే జగన్ నీటి చిచ్చు పెట్టారు



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర నీటి హక్కుల ముసుగులో స్వార్థ ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా సాగర్‌పై దండయాత్ర చేశారని టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసమే జగన్ నీటి చిచ్చు పెట్టారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోలీసులను జగన్ ఉసిగొలిపారు. డెల్టా రైతులు మొత్తుకున్నా సీఎం జగన్ నోరు మెదపలేదు. హఠాత్తుగా తెలంగాణ ఎన్నికల రోజు జగన్నాటకానికి తెరలేపారు. తెలుగువారి మధ్య చిచ్చుపెట్టడమే జగన్ లక్ష్యమా? రాష్ట్ర సమస్యలపై నాలుగున్నరేళ్లుగా జగన్ ఎందుకు ప్రశ్నించలేదు? ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తారని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

నాగార్జునసాగర్ సాక్షిగా జగన్ ఆడిన జగన్నాటకం : అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కృ్యాఎష్ణా జలాల కేటాయింవుల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కంటితుడువు చర్యగా కూడా కేంద్రానికి లేఖ రాయని జగన్ రెడ్డి హఠాత్తుగా రైతుల కోసమే దండయాత్ర చేశానని చెప్పడం ప్రజల్ని మోసగించడమేనని టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ పై వందలాది పోలీసులతో జగన్ రెడ్డి చేయించిన దండయాత్ర రాష్ట్ర ప్రయోజనాల కోసమా, లేక స్వీయ రాజకీయ స్వప్రయోజనాల కోసమా? అని ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో ధూళిపాళ్ల మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటి హక్కులు కాపాడాలనే తపన, తాపత్రయం నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డిలో ఏ కోశానా కనిపించలేదని ధూళిపాళ్ల విమర్శించారు. డెల్టా రైతాంగం నీళ్లులేక రోడ్లెక్కి ఆందోళనలు చేసినా చివరి ఆయకట్టు భూములు ఎండిపోతున్నాయని గగ్గోలు పెట్టినప్పుడు కూడా స్పందించని జగన్ రెడ్డి తెలంగాణలో ఎన్నికలు జరిగే ముందు రోజు రాత్రికి రాత్రి తన పోలీసు సైన్యాన్ని సాగర్ డ్యామ్ పైకి పంపి వీరంగం వేయించడం ఎంతటి దిగజారుడుతనమో ప్రజలే ఆలోచించాలన్నారు.



# తెలంగాణ ఎన్నికల పర్వం

# నేడే తేలనున్న పార్టీల భవితవ్యం

## • బ్యాలెట్ బాక్సుల్లో భవితవ్యం • నేడే ఓట్ల లెక్కింపు

**• ఫలితాలపై నరాలు తెగే ఉత్కంఠ • ఉదయం 8 గంటలకే లెక్కింపు ప్రారంభం**
**• మూడంచెల భారీ భద్రత • రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు**
**• ఈసారి పెరిగిన పోస్టల్ బ్యాలెట్ ల సంఖ్య • ఉదయం 10:30 గంటలకే తొలి ఫలితం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల మూడో తేదీన ఆదివారం ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.నిర్ణీత సమయం అయిన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు ఆ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడం జరిగింది.మూడంచెల భద్రత మధ్య ఓట్ల లెక్కింపు జరగనుంది.అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరగకపోగా, పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపుకు సంబంధించి ముమ్మరంగా ఏర్పాట్లు కాగా, మరోవైపు తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పలు జాగ్రత్తలు తీసుకున్నారు.తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరిగాయి. ఈ పోలింగ్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఆదివారం డిసెంబర్ మూడో తేదీన జరగనుందని ఎన్నికల సంఘం ముందే ప్రకటించింది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మూఢంచెల భద్రతను అమలు చేస్తున్నట్లుగా ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. 113 నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు 14 టేబుళ్ల ద్వారా జరుగుతాయని, 500కు పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్న ఆరు నియోజకవర్గాల్లో 28 టేబుల్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాస్తవానికి 2018 ఎన్నికలతో పోలిస్తే 2023లో జరిగిన పోలింగ్ శాతం కొంత తగ్గింది.ఈ లెక్కింపులో మొదట పోస్టల్ బ్యాలెట్ లను లెక్కిస్తారు. లెక్కింపు పూర్తయిన తర్వాతే ఈవీఎంలలో పోలైన ఓట్లను లెక్కిస్తారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ లో



సంఖ్య పెరిగింది. మొత్తంగా 1,80,000 పోస్టల్ బ్యాలెట్లు లెక్కించాల్సి ఉంటుంది.ఇది పూర్తయిన తర్వాత ఉదయం 8:30 గంటల నుంచి ఈవీఎంలలో ఓట్ల లెక్కింపును మొదలు పెడతారు. అరగంటలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తిగా కాకపోతే, పోస్టల్ బ్యాలెట్లు, ఈవీఎంలలో లెక్కింపులను సమాంతరంగా మొదలుపెడతారు. కౌంటింగ్ పరిశీలకుల సమక్షంలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుంది. కౌంటింగ్ విషయంలో వారి ఆమోదం తర్వాతే ఫలితాలను వెల్లడిస్తారు. కౌంటింగ్ లో ఎలాంటి సమస్యలు, అభ్యంతరాలు తలెత్తకుండా ప్రతి టేబుల్ కు ఒక సూక్ష్మ పరిశీలకుడిని ఎలక్షన్ కమిషన్ నియమించింది. దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఇప్పటికే వెల్లడించారు. కొన్నిచోట్ల సాయంత్రం ఐదు గంటల లోపు క్యూ లైన్ లో నిలుచున్న



అభ్యర్థులకు,ఎన్నికల నిబంధన మేరకు ఓటు వేయడానికి అవకాశం ఇవ్వడంతోపోలింగ్ రాత్ర 9:30 గంటల వరకు జరిగింది. 79 నియోజకవర్గాల్లో 75 శాతానికి మించి పోలింగ్ నమోదయింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా కేంద్రాల్లో సాయంత్రం నాలుగు గంటల తర్వాత పోలింగ్ పెరిగింది. ఈసారి ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘించిన కేసులు ఎక్కువ స్థాయిలో నమోదయ్యాయి. 2018 ఎన్నికల్లో 2,400 కేసును నమోదు అయితే, ఈసారి 13వేల వరకు ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన కింద ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి.

**సర్వత్రా ఉత్కంఠ :** ఇదిలా ఉండగా ఆదివారం ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం తో పాటు జాతీయ వ్యాప్తంగా ఉత్కంట నెలకొంది. మూడు పార్టీలు కూడా తాము గెలుస్తామంటే తాము గెలుస్తామని ప్రకటించాయి. అయితే ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్ పార్టీ మరియు భారత రాష్ట్ర సమితి పార్టీల మధ్యనే ఉంది. ప్రభుత్వం తామే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది . బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తాం అని తెలియజేసింది. ఆ దిశగా మానసికంగా కాంగ్రెస్ సిద్ధమైంది. భారత రాష్ట్ర సమితి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తుంది. ఎగ్జిట్ పోల్స్ తో తమకు సంబంధం లేదని ప్రకటించడం జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆదివారం వెలవడనున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఫలితాలు అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# కేటీఆర్‌కు నాకు ఎలాంటి పోలిక లేదు
## నాది మెరిట్ కోటా : రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజకీయాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అని, తనది మెరిట్ కోటా అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ఎన్నికల్లో ఓట్ల కౌంటింగ్‌కు ఒకరోజు ముందు శనివారం రేవంత్ ఇంటి వద్ద ఆయన అభిమానులు రేవంత్ సీఎం సీఎం అని నినా దాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు, కేటీఆర్‌కు మధ్య ఎలాంటి పోలికా లేదని కాంగ్రెస్ రాజకీయ పోరాటమంతా కేసీఆర్‌తోనేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షునిగా, మల్కాజిగిరి ఎంపీగా ఉన్న రేంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరవున సీఎం రేసులో ముందు వరుసలో ఉన్నారు. ఇప్పటికే వెల్లడైన తెలంగాణ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు దాదాపు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే, కాంగ్రెస్ పార్టీలోనే కొందరు రేవంత్‌రెడ్డి సీఎం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. బక్క జడ్సన్ లాంటి ఎస్సీనేత రేవంత్‌కు సీఎం పదవి ఇవ్వొద్దు అని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి ప్లకార్డులు ప్రదర్శించి మరీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుని కాంగ్రెస్‌కు మద్దతిచ్చిన వైఎస్ఆర్టీపీ అధినేత వైఎస్ షర్మిల కూడా పరోక్షంగా రేవంత్ సీఎం అభ్యర్థిత్వాన్ని తోసివుచ్చారు. పార్టీలో ఆయనకన్నా విశ్వసనీయత కలిగిన నేతలున్నారని మీడియా సమావేశంలోనే డైరెక్టుగా చెప్పారు.

# కేసీఆర్‌కు వైఎస్ షర్మిల వెరైటీ గిఫ్ట్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో నేడు (ఆదివారం) ఎన్నికల ఫలితాలు వెల్లడికాను న్నాయి. గెలువు తమదే అంటే తమదే అంటూ అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలారెడ్డి వెరైటీ గిఫ్ట్ పంపించారు. బైబై కేసీఆర్ అంటూ కేసీఆర్‌కు సూట్ కేసును గిఫ్ట్‌గా పంపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. బైబై కేసీఆర్..కేసీఆర్ సూట్ కేసు పట్టుకుని సర్దుకునే టైం వచ్చింది. కేసీఆర్ గారు ప్యాక్ అప్ చేసుకోండి. బైబై కేసీఆర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలనకు ఎండ్ కాడ్ పడబోతుందన్నారు. కేసీఆర్ ప్యాక్ అప్ చేసుకునే టైం వచ్చిందని... ఆయనకు ఒక గిఫ్ట్ ఇస్తున్నామని అన్నారు. కర్నాటక ఎన్నికల్లో 71 మంది పదివేల మెజార్టీతో గెలిచారు. పదివేల మెజార్టీ అయినా కూడా ముఖ్యం కాబట్టి.. తాము పోటీ చేసి ఒకవేల 5,000 ఓట్లు చీల్చినా తేడా వస్తుందని.. కేసీఆర్‌ను ఓడించాలని కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చామని అన్నారు. ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నారని తెలంగాణ ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. కేసీఆర్ అవినీతి మీద బీజేపీ ఒక్క యాక్షన్ కూడా తీసుకోలేదని విమర్శించారు. వీళ్లిద్దరు తోడుదొంగలు అయి కలిసే ఉన్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు మించిన కరెప్ట్ పొలిటీషియన్ లేరని అమిత్ షా చెప్పారు. ఆయన ఏ స్కీం లు చేసినా అవినీతే అని మోదీ చెప్పారు. మీరు మీరు కలిసి లేకపోతే మేం ఎంక్వైరీ వేయాలని కోరినా ఒక్క యాక్షన్ కూడా ఎందుకు తీసుకోలేదు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటి కాకపోతే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వకుండా ఉండాలన్నారు. దీన్ని రిఫరాండంగా తీసుకోవాలి తప్ప ఎమ్మెల్యేలను కొనుగోలు చేయొద్దని అన్నారు. 2014, 2018లో 45 మందిని కేసీఆర్ కొన్నారని.. కేసీఆర్ కొన్న ఎమ్మెల్యేలు 40, ఎమ్మెల్సీ 4, ఎంపీ 1 రిని కొన్నారని తెలిపారు. ఇది మళ్లీ రిపీట్ కాకూడదని.. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి అధికారంలోకి వచ్చే విధంగా చేయకూడదని కేసీఆర్‌ను తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రెడిబిలిటీ ఉన్న వాళ్లు చాలా మంది ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం మారాలని.. ఎవరు ముఖ్యమంత్రికావాలన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయిస్తుందని వైఎస్ షర్మిలారెడ్డి చెప్పుకొచ్చారు.

# ఓట్ల లెక్కింపు సమయంలో ఇబ్బందులు లేకుండా చూడాలి
## పోలీసులను ఆదేశించిన డీజీపీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ వ్యాప్తంగా రేవు జరగనున్న ఓట్ల కౌంటింగ్ భద్రతపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ సందేశం ఇచ్చారు. ఓట్ల లెక్కింపు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సెంటర్లలో ఫలితాలు వస్తున్న సమయంలో, కౌంటింగ్ సెంటర్ బయట కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రౌండ్ల వారీగా వస్తున్న వివరాలను బట్టి కౌంటింగ్ సెంటర్ బయట పోలీసు బందోబస్తును పై అధికారులు సమీక్షించాలని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల మధ్య ఎలాంటి ఘర్షణలు జరగాకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు వారి ఆస్తులకు కూడా భద్రత కల్పించామని చెప్పారు. గెలిచిన అభ్యర్థులు ర్యాలీ తీసే విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు

# స్పెషల్ ఫ్లైట్‌లు రెడీ!
## ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ వైపే
## ఎమ్మెల్యేల తరలింపుకు స్కెచ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో ఎగ్జిట్‌పోల్స్ అన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపడంతో ఆ పార్టీ ముందు జాగ్రత్త చర్యలు ప్రారంభించింది. తమ పార్టీ తరవున గెలిచే ఎమ్మెల్యేలు చేయి జారిపోకుండా అన్ని చర్యలు తీసుకుంటోంది. ఫలితాల్లో పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటితే ఎలాంటి సమస్యలు ఉండవు కానీ అలాకాని పక్షంలో ఎమ్మెల్యేల హార్స్ ట్రేడింగ్ జరిగే అవకాశం ఉండడంతో కాంగ్రెస్ అధినాయకత్వం ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు పెద్ద స్కెచ్‌నే వేసింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కొందరు సీఎం కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారన్న ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలను కేసీఆర్ ఎగరేసుకుపోకుండా ఉండేందుకు క్యాంపు రాజకీయాలు నడపడంలో దిట్ట అయిన కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను రంగంలోకి దిగారు. కౌంటింగ్‌కు ఒక రోజు ముందే శనివారం సాయంత్రమే డీకే సహా ఆరుగురు కర్ణాటక మంత్రులు హైదరాబాద్ రానున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరవున పోటీ చేసిన అభ్యర్థులంతా హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ కృష్ణాకు రావాలని డీకే అండ్ కో ఇప్పటికే అభ్యర్థులను కోరినట్లు తెలిసింది. అభ్యర్థులతో డీకే ప్రత్యేకంగా భేటీ కానున్నట్లు సమాచాం. ఫలితాల వెల్లడి తర్వాత గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రత్యేక విమానాల్లో డీకే బ్యాచ్ బెంగళూరు రానున్నట్లు తెలుస్తోంది. కాగా,శనివారం ఉదయం తెలంగాణఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిసిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు కూడా గెలవబోయే కాంగ్రెస్ అభ్యర్థుల విషయమై ఒక స్పెషల్ రిక్వెస్ట్ చేశారు. తమ పార్టీ చీఫ్ పోలింగ్ ఏజెంట్‌కే ఎమ్మెల్యేల గెలువు ధృవీకరణ పత్రాలు అందజేయాలని కోరారు. దీనినిబట్టి పోటీచేసిన అభ్యర్థులు లోకల్‌గా అందుబాటులో ఉండరని తేలిపోయింది. ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత ఓ జాతీయ టీవీ ఛానల్‌తో మాట్లాడిన డీకే శివకుమార్ సీఎం కేసీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కేసీఆర్ ఇప్పటికే మా అభ్యర్థుల్లో కొంత మందికి టచ్‌లోకి వచ్చారని చెప్పారు. అయితే ఈసారి కేసీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాక్కోవడం అంత ఈజీ కాదని డీకే స్పష్టం చేశారు.2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏకంగా లెజిస్లేచర్ పార్టీని విలీనం చేసి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరిన విషయం తెలిసిందే.

# సహనాన్ని పరీక్షించకండి

**• రాజ్యాధికారంలో వాటా ఇవ్వండి? • ప్రజాస్వామ్య దేశంలో ఎందుకు ఇంత స్వార్థం**
**• దేశ జనాభాలో 56 శాతం బీసీలు • పన్నులు కట్టేది మేము..హక్కులు కల్పించేలేరా**
**• చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి • డిసెంబర్ 13,14లో ఛలో ఢిల్లీ..పార్లమెంట్ ముట్టడి • జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీ - పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. చేస్తూ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి డిసెంబర్ 13,14న వేలమందితో చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఢిల్లీలో పార్లమెంటు వద్ద భారీ ప్రదర్శన నిర్వహిస్తామని, అలాగే ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను, ప్రతిపక్ష పార్టీలను, లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలిసి పార్లమెంటు లో బీసీ బిల్లు పెట్టించడానికి ఒత్తిడి తెస్తామన్నారు. ఈ సమావేశానికి జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర బి.సి హక్కుల పోరాట కమిటీ అధ్యక్షులు బొల్లు మహీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలనే డిమాండ్ న్యాయమైనది. రాజ్యాంగబద్ధమైనది. ప్రజాస్వామ్య బద్ధమైనది. స్వాతంత్రం వచ్చినప్పుడే బీసీలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు పెట్టాలి. కానీ చాలా ఆలస్యంగా 40 సంవత్సరాల తర్వాత విద్యా- ఉద్యోగాలో రిజర్వేషన్లు పెట్టారు. కానీ రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెట్టలేదు.ఎస్సీ ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టారు మహిళలకు పెట్టారు. కానీ బీసీల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మౌనం పాటిస్తుందన్నారు దీని మూలంగా గత 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతూ వస్తుంది. అంతే కాదు దేశంలో 2600 బిసి కులాలు ఉండగా ఇంతవరకు 2540 బీసీ కులాలు పార్లమెంటు గేటు దాటలేదు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి పార్లమెంటు సభ్యులు కూడా లేరు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సేకరించిన లెక్కల ప్రకారం రాజకీయరంగంలో బీసీల ప్రాతినిధ్యం 14 శాతం ప్రాతినిధ్యం దాటడం లేదు. దేశ జనాభాలో 56 శాతం జనాభా గల బీసీలకు 76 సంవత్సరాల తర్వాత కూడా 14 ప్రాతినిధ్యం లభించడం లేదంటే ఇదెట్లా ప్రజాస్వామ్యవుతుందని ప్రశ్నించారు. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీల గురించి ఒక్క రాజకీయ పార్టీ కూడా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. గతంలో 2019 జూన్ 21న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు 14 రాజకీయ పార్టీలు బిసి బిల్లుకు మద్దతు ఇచ్చారు. కానీ బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకపోవడం వలన బీసీ బిల్లు పాస్ కాలేదు. ఈ సారి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టి బీసీ బిల్లు పాస్ అయ్యే వరకు వదిలిపెట్టమన్నారు. బీసీ బిల్లుకు మద్దతుగా కోరారు. వివిధ పార్టీలలో ఉన్న బి.సి నాయకులు, బిసి కుల సంఘాల నాయకులు పార్టీలకతీతంగా రాజకీయ రిజర్వేషన్లకై ఉద్యమించాలని కోరారు. తెలంగాణా ఉద్యమం లాగ బి.సి ఉద్యమాన్ని ఉధృాఎతం చేస్తామని పిలువునిచ్చారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ



గొర్రెలు బర్రెలు పందులు పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సి లను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బి సి లకు అన్ని రాజకీయ పార్టీలు బి సి లకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బి.సి లకు అన్యాయం చేసే పార్టీల బరతం పడతామని హెచ్చరించారు. మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే కేవలం రెండు సిఫార్సులు మాత్రమే అమలుచేశారు. మిగతా 38 సిఫార్సులు ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. రాజ్యాంగబద్ధమైన కమిషన్ సిఫార్సులకు విలువలేదా? అమలు చేయరా? ఈ పేదకులాలు అభివృాఎద్ధి చెందకూడదా? బి.సి. కులాలను కులకోణంలో చూసి ఈర్ష్య, ద్వేషాలతో అణచివేస్తున్నారు. ఈ కులాల అభివృాఎద్ధికి 75 సంవత్సరాల క్రితమే అనేక పథకాలు, స్కీములు పెట్టాలి. కాని పెట్టలేదు. ఇలా పెట్టకపోవడం వలన ఈ కులాల అభివృాఎద్ధి ఆగిపోయింది. ఒకవైవు దేశం అభివృాఎద్ధి చెందుతుంది. దేశ సంపద వృద్ధి చెందుతుంది. ఇందులో పేదకులాలకు వాటా రావాలి కదా! కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను అధికాంలోకి తేవడానికి బి.సి.లు ఓట్లు వేయాలి. అలాగే ప్రపంచదేశాల నుండి తెచ్చే అప్పులకు బి.సి.లను బాధ్యలను చేయాలి. కాని ఈ దేశ సంపదలో అధికారంలో వాటా ఇవ్వరా? ఇదేమి ఆటవిక న్యాయం? ఇన్ని సంవత్సరాలు ఈ బి.సి. కులాలకు అన్యాయం చేశారు. ఇంకా అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దేశంలోని 70 కోట్ల మంది బి.సి. కులాలను అభివృాఎద్ధి చేయకపోతే ఈ దేశం అగ్రదేశంగా ఎలా రూవుదిద్దుకుం టుంది. ఈ భారతదేశం అగ్రదేశంగా రూవుదిద్దు కోవద్దా! అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నీల వెంకటేష్, రాజేందర్, అనం తయ్య, నంద గోపాల్, వేముల రామకృష్ణ, భూపేష్ సాగర్, ఏనుగంటి రాజు నేత, జెన్నాల నరసింహ, ఉదయ్, నిఖిల్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ
## ప్రధాన అధికారి వికాస్ రాజ్ దిశా నిర్దేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్త చేసినట్టు ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలియజేశారు. నిర్ణీత సమయం ప్రకారం ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని అన్నారు. అనంతరం పోలైన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ అధికారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ అప్రమత్త ంగా ఉండి ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. ఈ మేరకు ఆయన అధికార యంత్రంగానికి మరియు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు తెలియ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల కోసం రంగంలోకి ఏఐసీసీ పెద్దలు

**• కేసీఆర్ వ్యూహానికి సరైన వ్యూహం**
**• ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ప్రయత్నం**
**• రంగంలోకి దిగిన డీకే శివకుమార్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం నాడు కౌటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నది. కాగా ఈ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల ను సీఎం కేసీఆర్ రచించిన వ్యూహం నుంచి కాపాడుకోవడానికి ఏఐసీసీ పలు ప్రణాళికలను రూపొందించింది. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్‌నూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టే అవకాశం ఉందని తెలపడంతో తమ అభ్యర్థులను కాపాడుకోవడానికి ఏఐసీసీ పలు జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కౌంటింగ్ కేంద్రాలను దాటి రావద్దని కాంగ్రెస్ అభ్యర్థులకు ఏఐసీసీ ఆదేశించింది. ఏఐసీసీ పరిశీలకులు కూడా కేటాయించిన కౌంటింగ్ కేంద్రాల వద్దనే ఉండాలని సూచించింది. అభ్యర్థులు వెంటనే హైదరాబాద్కు రావద్దని పీసీసీ నేతలు తెలిపారు.

**డీకే శివకుమార్ ప్లాన్ ఇదే :** శనివారం రాత్ర 11:30 గంటలకు హైదరాబాద్కు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి



డీకే శివకుమార్ వచ్చారు. . తాజ్ కృాఎష్ణా హోటల్లో రాత్రి ఆయన బస చేసారు. ఆదివారం తాజ్ కృాఎష్ణా నుంచి కౌంటింగ్ ప్రక్రియను డీకే శివకుమార్ పరిశీలించ నున్నారు.అలాగే ఈ రోజు ఉదయం రాష్ట్రానికి మరికొందరు ఏఐసీసీ నేతలు రానున్నారు. అలాగే తెలంగాణ అభ్య ర్థులకు రక్షణగా కర్ణాటక నుంచి ఎమ్మెల్యేలను రాష్ట్రానికి ఏఐసీసీ పిలిపించింది. ఒక్కో నియోకవర్గ బాధ్యతను ఒక్కో కర్ణాటక ఎమ్మెల్యేకు అప్పగించింది. గెలిచిన అభ్యర్థులను వారే హైదరాబాద్కు తీసుకొని రానున్నారు.

# సీఈవో వికాస్‌రాజ్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ సీఈవో వికాస్‌రాజ్‌తో కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రైతుబంధు నిధులు దారి మళ్లిస్తున్నారని సీఈవోకు నేతలు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ లావాదేవీలపై నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. ఈవోతో భేటీ అనంతరం ఉత్తమ్ మాట్లాడుతూ.. రైతుబంధు నిధుల దారి మళ్లింపుపై ఢిల్లీలో సీఈసీ దృాఎష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. నాలుగు అంశాలపై సీఈవో వికాస్‌రాజ్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రైతుబంధు నిధులను మళ్లిస్తున్నారని ఫిర్యాదు చేశామన్నారు. భూ రికార్డులు మారుస్తున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ రికార్డులు మారుస్తున్నారన్నారు. ప్రభుత్వ లావాదేవీలపై నిఘా పెట్టాలని సీఈసీకి ఫిర్యాదు చేశామని ఉత్తమ్‌కుమార్ వెల్లడించారు. సీఈవోను కలిసిన వారిలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , మధుయాష్కీ, ఉత్తమ్, పొంగులేటి ఉన్నారు

సూర్య
విజయవాడ
ఆదివారం
3 డిసెంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం విశ్వవ్యాప్తంగా 100 కోట్లకు పైగా దివ్యాం గులు (ప్రపంచ జనాభాలో దాదాపు 15 శాతం) ఉన్నారని తెలుస్తున్నది. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడం, వారి ఆర్థిక/రాజకీయ/సాంస్కృతిక/సామాజిక శ్రేయస్సుకు కార్యాచరణ అమలు చేయడం, వారికి సహానుభూతిని ప్రకటించడం, అవసర చేయూతను స్వచ్ఛందంగా అందించడం లాంటి పలు అంశాలను చర్చించడానికి 1992 నుంచి ప్రపంచవ్యాప్తంగా 03 డిసెంబర్‌న "అంతర్జాతీయ దివ్యాంగుల దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినం-2023 నినాదంగా "ఐక్య కార్యాచరణతో దివ్యాంగుల సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచంలో అతి పెద్ద మైనారిటీ వర్గంగా అంగవైకల్యం కలిగిన వారు ఉన్నారు. అంగవైకల్యంతో బాధ పడుతున్న వ్యక్తుల్లో అనారోగ్యం, పేదరికం, అవిద్య లాంటి సమస్యలు సర్వసాధారణంగా కనిపిస్తాయి. దివ్యాంగులకు విద్య, వైద్య వసతులు కలిపించడం తక్షణావసరం అని భావించాలి.

హైదరాబాదులో బొల్లంట్ పరిశ్రమలను స్థాపించిన దివ్యాంగుడు, ఔత్సాహిక పారిశ్రామికవేత్త బొల్లం శ్రీకాంత్ పుట్టుక నుంచే అంధత్వ చీకట్లను ఎదుర్కొన్నారు. 07 జూలై 1991న సీతారాంపురం, మచిలీపట్నంలోకి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శ్రీకాంత్ తన 6వ ఏటనే సమీప

## దివ్యాంగుల మేధను దేశాభివృద్ధికి వాడుకుందాం

పాఠశాలకు 4-5 కిమీ కాలి నడకన వెళ్లి అక్షర యాత్ర ప్రారంభించారు. తోటి విద్యార్థుల నుంచి నిర్లక్ష్యం, నిరాదరణ అనుభవిస్తూనే హైదరాబాదులోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశారు. అనంతరం ఇంటర్మీడియట్లో సైన్స్ గ్రూపులో ప్రవేశానికి ప్రభుత్వం నిరాకరించగా కోర్టు ద్వారా ప్రవేశం పొంది చిన్మయా దివ్యాంగ అంధుల విద్యాలయం నుంచి 98 శాతం మార్కులతో పూర్తి చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. యన్‌ఐటిలో అడ్మిషన్ పొంగడానికి ప్రయత్నించగా వారు నిరాకరించారు. ఇంజనీరు కావాలనే కాంక్ష, పట్టుదల పెరిగి అమెరికాలోని ప్రతిష్టాత్మక మాచెస్యూట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యంఐటీలో ప్రథమ అంతర్జాతీయ అంధ విద్యార్థిగా మేనేజ్‌మెంట్ సైన్స్ కోర్స్ పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. అమెరికాలో పలు కంపెనీల ఉద్యోగాలు వచ్చినా దేశ సేవ చేయాలనే విలక్షణ లక్ష్యంతో ఇండియాకు వచ్చారు. 2012లో హైదరాబాదు చేరి 'బొల్లంట్ పరిశ్రమ'ను స్థాపించి లాభాల బాటన నడుపుతున్నారు. పరిశ్రమను పరుగులెత్తిస్తున్న బొల్లం ఈదడం, చెస్ ఆడడం, క్రికెట్ క్రీడల్లో రాణించారు. శ్రీకాంత్ ప్రతిభను గుర్తించిన నవ సమాజం పలు పురస్కారాలను అందజేయడం జరుగుతోంది. ఏ పి జె అబ్దుల్ కలాం, ఆచార్య సుదర్శన్ ద్వయంతో కలిసి 'లీడ్ ఇండియా-2020' లో విశిష్ట సేవలను అందిస్తున్నారు. 2011లో దివ్యాంగులకు సమన్వయ కేంద్రాన్ని ప్రారంభించిన శ్రీకాంత్ ఆలోచనల ఫలితంగా బ్రెయిలీ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభి మైంది. రతన్ టాటా సహకారంతో స్థాపించిన బొల్లంట్ ఇండస్ట్రీస్ ద్వారా వందల దివ్యాంగులకు ఉద్యోగాలు కలిపించారు. పర్యావరణ హిత దిశగా రీసైకిల్డ్ క్రాఫ్ట్ పేప ర్, వ్యర్థాల నుంచి ప్యాకేజ్ ఉత్పత్తులు, సహజ ఆకుల నుంచి పేపర్, వ్యర్థ ప్లాస్టిక్ నుం చి ఉత్పత్తులను చేస్తున్న కంపెనీ సిఈఓగా 48 మిలియన్ పౌండ్ల టర్నోవర్ కలిగిన పరిశ్రమగా మలచగలిగారు. 2016లో సర్జ్ ఇంపాక్ట్ ఫౌండేషన్ స్థాపించి సుస్థిరాభివృద్ధి లక్ష్యం-2030 దిశగా అడుగులు వేస్తున్నారు. 2017లో ఆసియాలోనే 30 మంది ప్రతిభావంతుల ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. యంగ్ సర్వీస్, యూత్ ఎక్సలెన్స్, ఎంటర్‌ప్రూనర్ ఆఫ్ ది ఇయర్, యంగ్ చెంజ్ మేకర్, ఎమర్జింగ్ లీడర్‌షిప్, ఎమర్జింగ్ ఎంటర్ ప్రూనర్, నవ నక్షత్ర సన్మాన్, గ్లోబల్ ఫోరమ్ యంగ్ గ్లోబల్ లీడర్-2021 లాంటి పలు అవార్డులు పొందిన బొల్లం శ్రీకాంత్ నేటి సభ్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బొల్లం శ్రీకాంత్ అసాధారణ జీవితం నేటి యువతకు, ముఖ్యంగా దివ్యాంగులకు ప్రేరణగా నిలవాలనే ఉద్దేశ్యంతో బాలీవుడ్ ఆక్టర్ రాజ్‌కుమార్‌రావు బయోపిక్ తీయడానికి పూనుకోవడం ముదావహం. అబ్దుల్ కలాం అభిమానాన్ని చూరగొన్న శ్రీకాంత్ జీవిత లక్ష్యం దేశ రాష్ట్రపతి కావాలనే ప్రగాఢ వాంఛ తీరాలని కోరుకుందాం. అంధత్వాన్ని సవాళుగా తీసుకొని చీకట్లను చిదిమేస్తూ విజయ ఆకాశాన్ని ముద్దాడుతున్న బొల్లం జీవితం మనందరికీ ఆదర్శం, అనుసరణీయం, అభినందనీయం.

## సుఖాంతమైన టన్నెల్ ప్రమాదం

ఉత్తరాఖండ్ లో హై వే నిర్మాణం లో భాగంగా నిర్మితమౌతున్న సిల్క్యారా టన్నెల్ కూలి 41 మంది కార్మికులు చిక్కుకున్న ఉదంతం సుఖాంతం కావడం ఆనందదాయకం.17 రోజులపాటు బాహ్య ప్రపంచానికి దూరంగా బిక్కు బిక్కుమంటూ గడిపిన వారంతా క్షేమంగా, ఆరోగ్యంగా తిరిగి రావడంలో కీలక పాత్ర వహించిన రెస్క్యూ టీమ్స్ కు అభినందనలు.ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన జాతీయ విపత్తు నిర్వహణ శాఖ, రాష్ట్ర శాఖ మరియు ఇతర సంబంధిత శాఖలు చక్కటి సమన్వయం తో పనిచేశాయి.అయితే అడుగడుగునా ఊహించని అవాంతరాలు,యంత్ర పరికరాల వైఫల్యాలు ఎదురయ్యాయి.ఆపరేషన్ మొదట్లోనే కార్మికులతో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయగలిగి,వారికి నిరంతరాయంగా ఆహారం,నీరు సరఫరా చేయగలగడం తో సహాయ చర్యల విజయం పై ఆశలు నిలిచాయి. పలుమార్లు ఆశ నిరాశల మధ్య ఊగిసలాట,అవసరానికి అనుగుణంగా మార్చుతూ పోయే ప్రణాళికలు,వాటి విజయాలు,వైఫల్యాలు ఉత్కంఠభరితంగా మారాయి.అమెరికా నుండి తెప్పించిన డ్రిల్లింగ్ యంత్రం పని పూర్తవక ముందే బ్లేడ్ విరిగి మొరాయించగా,ప్రభుత్వం నిషేధించిన ర్యాట్ హోల్ మైనింగ్ పద్ధతి ఆఖర్లో అక్కరకు వచ్చింది.ఆ పద్ధతి ప్రకారం ఎలుక కలుగు చేసినట్టు మనుష్యులు తవ్వుతూ పోతారు..అయితే మధ్యలో మట్టి జారి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.ఆ రిస్క్ ని దృష్టి లో పెట్టుకుని ఆ విధానాన్ని ప్రభుత్వం నిషేధించింది.ఇప్పుడు యంత్రం మొరాయించిన చోట ఆ విధానం అక్కరకు రావడం విశేషం. ఏదేమైనా చివరకు అంతా క్షేమంగా బయటపడడం ఆనందదాయకం.ఈ ఉదంతం ఎన్నో పాఠాల్ని నేర్పాలి. హిమాలయాల సానువుల్లో జరుపుతున్న నిర్మాణాల భద్రత పై మరింత లోతుగా అధ్యయనం చెయ్యాలి.జరిగిన ప్రమాదం మూలాల్లోకి చూడాలి.ఏమైనా భద్రతా ప్రమాణాల ఉల్లంఘన జరిగి ఉంటే సరిదిద్దాలి. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు,ప్రపంచ స్థాయి నైపుణ్యాన్ని చూపిన రెస్క్యూ టీమ్స్ కు, సడలని ధైర్యంతో 17 రోజులు ప్రమాదంలో గడిపిన కార్మికులకు అభినందనలు.

– డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ,
పార్వతీపురం. 94408 36931.



# ఎన్నికల గ్యారంటీలు 'జుమ్లా' లేనా?

■ అసలు సాధికారత అంటే అర్థం తెలుసా? ■ డెంగ్ తన పాలనలో చైనా ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తి ■ అవసరాలన్నీ తామే తీర్చగలమన్న భ్రమల్ని చూపిస్తున్న పాలకులు ■ ఇష్టానుసారంగా హామీలు గుప్పించడం రాజకీయ పార్టీలకు రివాజు ■ 60శాతం సంక్షేమ పథకాలకు 40 శాతం ఉద్యోగుల జీతభత్యాలకు సరి



సి రామచంద్రయ్య
శాసనమండలి సభ్యుడు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

దేశంలోని దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు తరచుగా చెప్పేమాట - తమకు అధికారం ఇస్తే ప్రజలను సాధికారులుగా చేస్తాం అన్నది. అసలు సాధికారత (ఎంపవర్మెంట్) అంటే అర్థం ఏమిటి? దీనికి విస్తృతమైన అర్థాలు ఉన్నాయి. ముందుగా శారీరకంగా బలహీనంగా ఉన్న వ్యక్తి లేదా అతని కుటుంబాన్ని బలోపేతం చేయడం, ఆ తర్వాత ఆ కుటుంబాన్ని సామాజికంగా బలోపేతం చేయడం అన్నది సాధికారతలో ఓ భాగం. కుటుంబాన్ని బలోపేతం చేయడమనే ప్రక్రియ ఎలా జరుగుతుంది? ప్రతిరోజూ బలవర్ధకమైన ఆహారాన్ని వ్యక్తికి లేదా అతని కుటుంబానికి అందించాలి. వారు ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలి. అలా ఎంతకాలం చేయాలి? జీవితకాలంపాటు ఈ ప్రక్రియ కొనసాగాలి. కానీ, ఏ ప్రభుత్వమైనా అధికారంలో ఉండేది ఐదేళ్లపాటు మాత్రమే. ఐదేళ్లు ఉండే ప్రభుత్వం ఏ వ్యక్తినైనా, కుటుంబాన్నైనా, వర్గాన్నైనా జీవితకాలం పాటు పోషించలేదు కదా? అటువంటప్పుడు వారు సాధికారులు ఎలా అవుతారు?! ఆధునిక చైనా పితామహుడిగా చెప్పుకొనే డెంగ్ జియావో పెంగ్ దీనినే ఓ ఉదాహరణ ద్వారా వివరించారు. ఆకలి గొన్న వ్యక్తికి రోజూ ఓ చేప చొప్పున ఇస్తూపోతే.. అది ఇచ్చినంతకాలమే అతని ఆకలి తీరుతుంది. అదే అతనికి చేపలు పట్టే విద్య నేర్పించి, ఓ వలను ఇవ్వగలిగితే అతడు తన జీవితకాలం తన పొట్టను తానే పోషించుకొంటాడు. పైగా తన కుటుంబాన్ని సైతం ఆదుకోగలుగుతాడు. ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమం ఎలా ఇవ్వాలో సూక్ష్మంగా చెప్పాడు డెంగ్ ఈ ఉదాహరణ ద్వారా. ఇదే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరణలో పెట్టడం ద్వారానే డెంగ్ తన పాలనలో చైనాను ప్రపంచంలో ఓ బలమైన ఆర్థిక శక్తిగా రూపొందించగలిగాడు.

భారతదేశంలో ప్రజలను సాధికారుల్ని చేయడం అంటే వారి సమస్త వ్యక్తిగత, సామాజిక అవసరాలన్నీ తామే తీర్చగలమన్న భ్రమల్ని వారిలో కల్పించడం కొన్ని రాజకీయ పార్టీలకు చాలా కాలంగా అలవాటుగా మారింది. అటువంటి భ్రాంతిని ప్రజలకు కల్పించక పోతే వారి ఓట్లు తమకు పడవని కొందరు రాజకీయ నాయకులకు అనుమానం. ఎలాగైనా అధికారంలోకి రావాలి కనుక ఇష్టానుసారంగా హామీలు గుప్పించడం రాజకీయ పార్టీలకు రివాజుగా మారింది. అది ఇటీవలి కాలంలో మరింత వెర్రితలలు వేస్తోంది. వ్యవసాయరంగం మెరుగుదలబీ మౌలిక సదుపాయాల విస్తరణబీ విద్య, వైద్యం మొదలైనవి సామాన్యులకు అందుబాటులోకి తేవడం, శాంతిభద్రతలను పటిష్టపర్చి పారిశ్రామిక పెట్టుబడుల్ని ఆకర్షించడం ద్వారా నిరుద్యోగాన్ని పారద్రోలడం వంటి చర్యలు ఏ ప్రభుత్వానికైనా ప్రాధాన్యత కావాలి. మహిళలు, బాలలు, వృద్ధులకు తగిన సామాజిక సంరక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. వీటిపైన దృష్టి పెట్టగలిగితే ప్రజలను సాధికారుల్ని చేసినట్లే. కానీ, వ్యవసాయరం గాన్ని మెరుగుపర్చడమంటే.. కేవలం పెట్టుబడి సాయం అందించడం, రుణమాఫీలు ప్రకటించడం వరకే పరిమితం కావడం కాదు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులు చేపట్టడం మొదలుకొని చిట్టచివరి భూములకు నీళ్లందించే డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం వరకు ప్రభుత్వం చేపట్టాలి. కానీ, వీటికి తగిన నిధులు లేకపోవడం వల్ల దశాబ్దాలు పైబడినా, నీటిపారుదల వ్యవస్థలో చెప్పుకోదగ్గ పురోగతి ఉండటం లేదు. పన్నులు రుపేణా లభించే ఆదాయం, తెచ్చే అప్పులు, కేంద్రం నుండి అందేసాయం.. ఈ మొత్తంలో 60% సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తున్నామని కొన్ని ప్రభుత్వాలు చెప్పుకొస్తున్నాయి. మిగతా 40%లో ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలు, పెన్షన్లు తదితర పథకాలకు సింహభాగం ఖర్చు అయిపోతోంది. ఇక, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడానికి మిగిలేదేమీ ఉండటం లేదు. అదేమంటే, ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ఉచితాలుగా పరిగణించరాదని, అవి వారి జీవన ప్రమాణాలను పెంచుతున్నాయంటూ కొందరు ఆర్థిక వేత్తలు చాలా కాలంగా వాదిస్తున్నారు. అదే నిజమైతే, రాజకీయ పార్టీ లు గ్యారంటీలు ఎందుకు ప్రకటిస్తున్నట్లు?! దేశానికి స్వాతంత్ర్యం లభించి ఏడున్నర దశాబ్దాలు దాటినా పేదరికం నానాటికి ఎందుకు పెరిగిపోతోంది? 40 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలు ఉన్న రేషన్ బియ్యాన్ని, 4 దశాబ్దాల తర్వాత కూడా కిలో ఒక్క రూపాయికి మాత్రమే ఇస్తున్నారంటే అర్థం.. ఇప్పటివరకు అమలు చేసిన కార్యక్రమాలు, అందించిన సంక్షేమం - ప్రజలను ఏమాత్రం ఆర్థికంగా బలోపేతం చేయలేదనేగా?!

భారతదేశం - నిద్రపోతున్న ఓ ఆర్థిక దిగ్గజం (స్లీపింగ్ జెయింట్) అని 70వ దశకంలోనే నాటి సింగపూర్ అధ్యక్షుడు 'లీ కువాన్ యు' అన్నారు. 1991లో పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత గానీ దేశానికి పట్టిన స్తబ్దత వదలలేదు. దశాబ్దాలపాటు పట్టి పీడించిన కొన్ని జాఢ్యాలను వదిలించుకొని ఆర్థిక వ్యవస్థ వడివడిగా అడుగులు వేస్తూ.. పీవీ, డా|| మన్మోహన్ సింగ్ల ద్వయం చూపిన సంస్కరణలబాటలో ముందుకు సాగిన ప్రస్థానానికి దాదాపు 3 దశాబ్దాల వయస్సు. ఈ కాలంలో దేశం చాలా రంగాలలో అభివృద్ధి చెందిన మాట నిజం. ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతున్నది అన్నది కూడా ఓ వాస్తవం.

అయితే, ఈ ప్రస్థానం ఏ దిశగా సాగుతోంది? దేశంలోని సహజ వనరులన్నీ ప్రజలందరికీ సమానంగా చెందాలన్న రాజ్యాంగం లక్ష్యాలకు, రాజ్యాంగ నిర్మాత డా|| బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా దేశ సంపద కొంతమంది పారిశ్రామిక వేత్తలకు దఖలు పడింది. ప్రపంచ కుబేరుల జాబితాలో భారత్కు చెందిన ఇద్దరు లేదా ముగ్గురు మొదటి వరుసలో ఉండగా, మరో 10 మంది రెండో వంసలో కనిపిస్తారు. అదే సమయంలో. ప్రపంచ ఆకలి సూచీలో 180 దేశాల జాబితాలో ఇండియా 165-170 స్థానాల మధ్య ఊగిసలాడుతోంది. మనకంటే పొరుగునున్న ఆసియా దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ ఆకలి సూచీలో మెరుగైన స్థానంలో ఉన్నాయి. ఆర్థిక దిగ్గజమైన భారత్కు ఇంతకంటే అవమానం మరొకటి ఉంటుందా? ఈ 3 దశాబ్దాలలో దేశ సంపద బాగా పెరిగింది. దేశ స్థూల ఉత్పత్తి 40 లక్షల కోట్లు దాటింది. అదే సమయంలో దేశంలో ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోయినట్లు స్పష్టంగా తెలుస్తూనే ఉంది. దేశంలో పేదలు మరింత పేదలయ్యారు. సంపన్నులు పైపైకి ఎగబాకుతున్నారు. ఈ పూర్వరంగంలో పేదల ఆర్థిక స్థితిగతుల్ని మెరుగుపర్చడానికి ప్రకటిస్తున్న ఉచితాలు, గ్యారంటీ స్కీమ్లు ఏ మాత్రం ఉపయోగపడతాయి? రాజకీయ పార్టీల ఆలోచనల ఇంతకు మించి దాటి ముందుకు వెళ్లవా? ఒకప్పుడు బాగా ప్రాచుర్యం పొందిన సోషలిజం స్థానంలో చాలాకాలంగా పాపులిజం వచ్చి చేరింది. 'అన్నీ వర్గాలకు అన్నీ' అన్నదే పాపులిజం మూల సూత్రం. ఓట్లు రాల్చే ఈ 'ఇజం' చుట్టూనే నేటి రాజకీయాలు పరిభ్రమిస్తున్నాయి. ఈ పాపులిజం ఇటీవలి కాలంలో వెర్రితలలు వేయడమే నేటి విషాదం. ప్రజలు చెల్లించే పన్నులను పప్పుబెల్లాల్లా పంచే అధికారం రాజకీయ పార్టీలకు ఉన్నదా? ప్రపంచంలోనే 'మాస్టర్ పాపులిజమ్' అని పేరు పొందిన దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు 'జాకబ్ జుమా' ఆ దేశాన్ని అప్పుల ఊబిలో నెట్టివేశారు. ఆ దేశ జీడీపీలో అప్పుల నిష్పత్తి 50% దాటిన నేపథ్యంలో.. సొంత పార్టీ వారే ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి పదవి నుంచి దించి వేశారు. 'జాకబ్ జుమా' ఉదంతం ప్రపంచంలో అనేక దేశాలకు గుణపాఠం నేర్పింది. మొత్తం జీడీపీలో అప్పుల శాతం 24% మించరాదని, అదికూడా వృద్ధిరేటు 7% దాటినప్పుడే అది ఆమోదయోగ్యం కాగలదని ప్రముఖ ఆర్థికవేత్తలు నిగ్గు తేల్చారు. అయితే, భారత్లో కొన్ని రాజకీయ పార్టీలు ఇటువంటి లెక్కల్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. అధికారం కోసం మొదట కర్నాటకలో, ఆ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలు, ఇతర హామీల విలువ కనీసం రెండు రాష్ట్రాల బడ్జెట్లతో సమానం. ఇవి నెరవేర్చాలంటే ప్రజలపై అధికంగా పన్నులు వేయాలి, ఎఫ్.ఆర్.బి.ఎం ను మించి అప్పులు తేవాలి. అవీ చాలకపోతే ప్రభుత్వ భూములు అమ్మాలి. ఇప్పటికే విలువైన ప్రభుత్వ భూములు చాలావరకు వేలంలో పోయాయి. భవిష్యత్ అవసరాల కోసం తిరిగి భూములు కొనాల్సిన దుస్థితి ఇకపై రావొచ్చు. ఇక ఎటొచ్చీ, కొన్ని పథకాలను అమలు చేయకుండా మంగళం పాడొచ్చు. అలాగే ఎన్నికల ముందు ప్రకటించిన గ్యారంటీలనుసైతం ఎత్తివేయవచ్చు.

రాజకీయ పార్టీలు ప్రకటించే మేనిఫెస్టోలకు ఎలాంటి మార్గదర్శకాలు లేకపోవడం వల్లనే ఎడాపెడా హామీలు ప్రకటించడానికి కారణం అవుతోంది. గత ఏడాది ఎన్నికల కమిషన్ దేశంలోని దాదాపు 60 గుర్తింపు పొందిన పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై అభిప్రాయాలు కోరాలని ప్రయత్నించింది. అసలు ఎన్నికల కమిషన్ తాము ఇచ్చే వాగ్దానాలపై తమకు లక్ష్మణరేఖ గీచేందుకు అధికారం లేదని కొన్ని పార్టీలు ఖరాఖండీగా చెప్పాయి. ఈ సమస్యకు న్యాయపరమైన పరిష్కారం (లీగల్ రికోర్స్) కూడా లేదు. రాజకీయ పార్టీలు కావాలని అబద్ధపు హామీలిస్తే వాటికి రాజ్యాంగ రక్షణ లభించదని అమెరికా సుప్రీం కోర్టు తమ దేశంలోని రెండు ప్రధాన పార్టీలకు ఎన్నడో స్పష్టం చేసింది. అయినప్పటికీ, డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పోటీ చేసినపుడు అమెరికా, మెక్సికో సరిహద్దు ప్రాంతంలో భారీ గోడ నిర్మించి వలసదారుల అక్రమ చొరబాట్ల బెడద నివారిస్తానని, ఆ ఖర్చును మెక్సికో నుండే వసూలు చేస్తానని హామీ ఇచ్చాడు. అదృష్టవశాత్తు డొనాల్డ్ ట్రంప్ ఓటమి పాలయ్యాడు. లేకుంటే, ప్రజలను మభ్యపెట్టి ఓట్లేయించుకొని గెలిచాడనే కారణంగా అతనిపై కోర్టు ట్రయిల్ నడిచేది. అయితే మన దేశంలో రాజకీయ పార్టీల హామీల అంశంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నాయి. అందువల్ల ఆకాశమే హద్దుగా కొన్ని రాజకీయ పార్టీలు హామీల సునామీ సృష్టిస్తున్నాయి. 2014లో బీజేపీ తన మేనిఫెస్టోలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు అందిస్తామని చెప్పింది. విదేశాల్లో పోగుపడిన నల్ల ధనాన్ని వెనక్కి రప్పించి అందరి ఖాతాల్లో 15 లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని బీజేపీ అగ్రనేతలు నమ్మకంగా చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆ హామీల సంగతేమిటని కేంద్రమంతి 'అమిత్'ను నిలదీస్తే, అవన్నీ 'ఎన్నికల జుమ్లా' అని ఆయన ఒక్క మాటతో తేల్చేశారు. అంటే, ఎన్నికల సందర్భంలో ఎన్నో గాలి వాగ్దానాలు చేస్తుంటాం. వాటిని మీరు సీరియస్ గా తీసుకొంటే ఎలా? అనే అర్థంలో కొందరు రాజకీయ నాయకులు అంటున్నారు. ప్రజలు ఈ 'జుమ్లా' మాటలు నమ్మడం లేదనే కారణంగానే ఇప్పుడు గ్యారెంటీలు ఇస్తున్నారు. సదరు గ్యారెంటీలు అమలు జరుగుతాయన్న గ్యారెంటీ కూడా లేదు. ఇదొక చేదు వాస్తవం.

# యల్.జి.బి.టి గుర్తింపుపై రష్యా సుప్రీం సంచలన తీర్పు

■ అంతర్జాతీయ యల్.జి.బి.టి సామాజిక ఉద్యమంపై నిషేధం ■ గే స్వలింగ సంపర్కులు, ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధుల అరెస్టులకు అవకాశం ■ , మాస్కో, సెయింట్ పీటర్స్‌బర్గ్ పెద్ద నగరాలలో వృద్ధి చెందుతున్న గేలు ■ స్త్రీ, పురుష లింగాలు తప్ప ఇతర లింగాలను గుర్తించబోమన్న పుతిన్ ■ మానవ హక్కులను తిరస్కరించకుండా చట్ట సమానత్వం పాటించా

జనక మోహన రావు దుంగ
8247045230

నవంబర్ 30 వ తేదీన లెస్బియన్, గే, బై సెక్సువల్, ట్రాన్స్‌జెండర్ ( యల్.జి.బి.టి) గుర్తింపుపై రష్యా సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అంతర్జాతీయ యల్.జి.బి.టి సామాజిక ఉద్యమం అని పిలిచే దానిని నిషేధించమని న్యాయ మంత్రిత్వ శాఖ నుండి వచ్చిన అభ్యర్థనను తాను ఆమోదించినట్లు ప్రిసైడింగ్ న్యాయమూర్తి ప్రకటించావరు. విచారణ ప్రారంభమైనప్పటి నుంచి కోర్టు తీర్పు వెలువరించేందుకు దాదాపు ఐదు గంటల సమయం పట్టింది. ప్రకృతి విరుద్ధమైన లైంగిక సంబంధాలను ప్రోత్సహించడంపై, లింగమార్పిడి శస్త్రచికిత్సలపై ఇప్పటికే రష్యా ఆంక్షలను అమలు చేస్తోంది. ఈ చర్యలకు కొనసాగింపుగానే తాజాగా రష్యా సుప్రీంకోర్టు నుంచి పై ఆదేశాలు వెలువడ్డాయి. దీంతో ఇకపై రష్యాలో నిరసనలకు దిగే స్వలింగ సంపర్కులు, ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధుల అరెస్టులు పెరగొచ్చని భావిస్తున్నారు. వారిపై కేసుల నమోదును కూడా పోలీసులు పెంచనున్నారు. తన దేశంలోని ఉద్యమని ఉగ్రవాది అని రష్యా సుప్రీం కోర్టు నిషేధించింది. ఈ తీర్పుతో స్వలింగ సంపర్కులు మరియు ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధులు అరెస్టులు మరియు ప్రాసిక్యూషన్‌లకు దారితీస్తారని భయపడుతున్నారు. నవంబర్ 28న సుప్రీంకోర్టుకు సమర్పించిన సమర్పణలో, ఏడు ప్రముఖ రష్యన్ హక్కుల సంఘాలు న్యాయ మంత్రిత్వ శాఖ యొక్క వ్యాజ్యానికి మద్దతు ఇచ్చే నిర్ణయం వివక్షతతో కూడుకున్నదని మరియు అనేక రకాల హక్కులను ఉల్లంఘించవచ్చని పేర్కొంది. ఎల్ జి బి టి అనేది లెస్బియన్, గే, బైసెక్సువల్ మరియు లింగమార్పిడిని సూచిస్తుంది. 1980ల చివరి నుండి ఇది వాడుకలో ఉంది. రష్యన్ క్రిమినల్ చట్టం ప్రకారం తీవ్రవాద సంస్థలో పాల్గొనడం లేదా ఆర్థిక సహాయం చేస్తే 12 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది. అటువంటి సమూహాల చిహ్నాలను ప్రదర్శించినందుకు దోషిగా తేలిన వ్యక్తి మొదటి నేరానికి 15 రోజుల వరకు నిర్బంధంలో మరియు పునరావృతం చేసిన నేరానికి నాలుగు సంవత్సరాల వరకు జైలు శిక్షను ఎదుర్కొంటారు . దేశవ్యాప్త "ఉగ్రవాదుల జాబితా"లో తీవ్రవాద సంస్థతో ప్రమేయం ఉన్నట్లు అనుమానించబడిన వ్యక్తులను అధికారులు చేర్చవచ్చు మరియు వారి బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేయవచ్చు. 1991లో సోవియట్ యూనియన్ పతనం తరువాత రష్యా తన

ఎల్ జి బి టి వ్యతిరేక చట్టాలను కొన్నింటిని సరళీకరించింది. ముఖ్యంగా స్వలింగ సంపర్క సంబంధాలు 1993లో నేరరహితం చేయబడ్డాయి. 1997 నుండి లింగమార్పిడి రష్యన్లు గుర్తింపు పత్రాలపై వారి చట్టపరమైన లింగాన్ని మార్చుకోవడానికి కూడా అనుమతించబడ్డారు. రష్యా 1993లో స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించింది. 1999లో ఇది మానసిక రుగ్మతగా జాబితా చేయబడింది. 2013 నుండి, సాంప్రదాయేతర లైంగిక సంబంధాల గురించి పిల్లలకు అవగాహన కల్పించడం చట్టరీత్యా నేరంగా మారింది. సోవియట్ అనంతర కాలంలో ఈ సరళీకరణ పోకడలు ఉన్నప్పటికీ ఇటీవలి సంవత్సరాలలో రష్యన్ అధికారులు ప్రైడ్ పరేడ్‌లకు అనుమతులను తిరస్కరించడం, కార్యకర్తలను బెదిరించడం,అరెస్టు చేయడం మరియు ప్రభుత్వ అధికారుల ఎల్ జి బి టి వ్యతిరేక ప్రకటనలను క్షమించడం వంటివి చేయడం జరిగింది. జూన్ 29 న అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసిన ఫెడరల్ యాంటీ-ఎల్‌జిబిటి ప్రచార చట్టం ఈ సంవత్సరం జూన్ 30 నుండి రష్యాలో అమల్లోకి వచ్చింది. స్త్రీ, పురుష లింగాలు తప్ప ఇతర డజన్ల కొద్దీ లింగాల వారిని గుర్తించడానికి తాము సిద్ధంగా లేమని రష్యా అధ్యక్షుడు పుతిన్ గతంలో చాలాసార్లు తేల్చి చెప్పారు. ఇతర లింగాల వారి హక్కుల గురించి రష్యాపై ఒత్తిడి పెంచే హక్కు పశ్చిమ దేశాలకు కానీ, ఇతర సంస్థలకు కానీ లేదని స్పష్టం చేశారు. రోడ్లపై అలాంటి లింగాల వారి ఆగడాలను ఉపేక్షించబోమని ఆయన చెప్పారు. రష్యా చాలా కాలంగా స్వలింగ సంపర్కానికి సంబంధించి బలమైన ప్రతికూల అభిప్రాయాలను కలిగి ఉంది. ఇటీవలి పోల్‌లు చాలా మంది రష్యన్లు స్వలింగ సంపర్కానికి వ్యతిరేకంగా ఉన్నారని మరియు స్వలింగ సంపర్కుల పట్ల వివక్ష చూపే చట్టాలకు మద్దతునిచ్చారని సూచిస్తున్నాయి. సాంఘిక వివక్ష, నేరాలు మరియు స్వలింగ సంపర్కులపై హింస ఇటీవల పెరిగినందుకు అంతర్జాతీయ విమర్శలను అందుకున్నప్పటికీ , మాస్కో మరియు సెయింట్ పీటర్స్‌బర్గ్ వంటి పెద్ద నగరాలు అభివృద్ధి చెందుతున్న ఎల్ జి బి టి కమ్యూనిటీని కలిగి ఉన్నాయని చెప్పబడింది . నవంబర్ 13న, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో రష్యా యొక్క మానవ హక్కుల రికార్డు యొక్క నాల్గవ యూనివర్సల్ పీరియాడిక్ రివ్యూ సందర్భంగా రష్యా డిప్యూటీ జస్టిస్ మినిస్టర్ ఆండ్రీ లోగినోవ్, రష్యాలో లైంగిక ధోరణి లేదా లింగ గుర్తింపు ఆధారంగా ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు . అంతర్జాతీయ ఎల్‌జిబిటి ఉద్యమం ఒక ఉగ్రవాద సంస్థ అని రష్యా యొక్క సుప్రీం కోర్ట్ తీర్పునిచ్చిన నేపథ్యంలో దేశంలోని అన్ని రకాల ఎల్‌జిబిటి హక్కుల కార్యాచరణను ప్రమాదంలో పడేస్తుందని హ్యూమన్ రైట్స్ వాచ్ తన ఆందోళనను వ్యక్తపరిచింది. తూర్పు యూరప్ మరియు మధ్య ఆసియా కోసం అమ్నెస్టీ ఇంటర్నేషనల్ డైరెక్టర్



మేరీ స్ట్రూథర్స్ ఈ నిర్ణయం అవమానకరం అని అన్నారు. ఎల్‌జిబిటి హక్కులకు సంబంధించిన ఏదైనా కార్యకలాపాలకు సంబంధించి ఎవరినైనా ఏకపక్షంగా విచారించేందుకు ఈ తీర్పు అధికారులను అనుమతిస్తుందని మానవ హక్కుల రక్షకులు భయపడుతున్నారు. ఐక్యరాజ్య సమితి ( యు ఎన్ ) మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ రష్యా యొక్క అత్యున్నత న్యాయస్థానం "అంతర్జాతీయ ఎల్‌జిబిటి ఉద్యమం" అని పిలిచే దానిని చట్టవిరుద్ధం చేస్తూ "ఉగ్రవాదం" అని ముద్రవేయడాన్ని ఖండించారు. ఈ చర్య స్వలింగ సంపర్కులు మరియు లింగమార్పిడి హక్కుల సమూహాలకు పూర్తిగా నిషేధించబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం మానవ హక్కుల రక్షకులు మరియు ఎల్‌జిబిటి ప్రజల హక్కుల కోసం నిలబడిన వారిని ఉగ్రవాదులుగా చూపించే ప్రమాదం ఉందని, మానవ హక్కుల పని చేసినందుకు ఎవరినీ జైలులో పెట్టకూడదు లేదా వారి లైంగిక ధోరణి లేదా లింగ గుర్తింపు ఆధారంగా వారి మానవ హక్కులను తిరస్కరించకూడదని, చట్టం సమానత్వం మరియు వివక్షత లేని సూత్రాలను సమర్థించాలి మరియు రక్షించాలని, అసమానత మరియు వివక్షను కొనసాగించడానికి చట్టాన్ని ఎప్పుడూ ఉపయోగించకూడదని మిస్టర్ టర్క్ అన్నారు. రష్యన్ అధికారులను మానవ హక్కుల రక్షకుల పనిపై సరికాని ఆంక్షలు విధించే లేదా ఎల్‌జిబిటి వ్యక్తుల పట్ల వివక్ష చూపే చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరారు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## పెరిగిన బంగారం ధరలు



హైదరాబాద్ : దేశంలో బంగారం ధరలు శనివారం పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 220 మేర, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 200 మేర పెరిగాయి. 10 గ్రాముల బంగారం ధర సగటున రూ. 62 వేల వరకు పలుకుతోంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర సుమారు రూ. 63,760 పలుకుతుండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 58,450 వరకు పలుకుతోంది. అదే సమయంలో వెండి కిలో ధర రూ. 80,500 వరకు ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 63760 కాగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 58450 వరకు పలుకుతోంది.
దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలు ఢిల్లీ (10 గ్రాములు)
24 క్యారెట్ల బంగారం- రూ. 63910 22 క్యారెట్ల బంగారం- రూ. 58600.
ముంబయి (10 గ్రాములు)
24 క్యారెట్ల బంగారం- రూ. 63760
22 క్యారెట్ల బంగారం- రూ. 58450.
చెన్నై (10 గ్రాములు)
24 క్యారెట్ల బంగారం- రూ. 64 530
22 క్యారెట్ల బంగారం- రూ. 59 150.
కోల్ కతా (10 గ్రాములు)
24 క్యారెట్ల బంగారం- రూ. 63760
22 క్యారెట్ల బంగారం- రూ. 58450.




### జెఎల్ఆర్ ఇండియా
## వార్షిక హాలిడే సర్వీస్ క్యాంప్

ముంబై : జెఎల్ఆర్ ఇండియా ఈరోజు తమ వార్షిక హాలిడే సర్వీస్ క్యాంప్ 4వ తేదీ నుండి 9 డిసెంబర్ 2023 వరకు భారతదేశంలోని అన్ని అధీకృతఎల్ఆర్ రిటైల ర్లలో నిర్వహించబడుతుందని ప్రకటించింది. క్యాంపులో, క్లయింట్లు సమగ్ర వాహన తనిఖీ మరియు బ్రాండెడ్ వస్తువులు, ఉపకరణాలు మరియు విలువ ఆధారిత సేవలపై ప్రత్యేక ఆఫర్ల నుండి ప్రయోజనం పొందవచ్చు. అన్ని వాహనాలకు అధిక శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులు హాజరవుతారు మరియు అవసరం మైన చోట జెఎల్ఆర్ జెన్యూన్ పార్ట్ హామీని అందుకుంటారు. ఈ శిబిరం 32-పాయింట్ ఎలక్ట్రానిక్ వెహికల్ హెల్త్ చెక్-అప్, బ్రేక్ మరియు వైపర్ చెక్, టైర్ మరియు ఫ్లూయిడ్ లెవెల్ చెక్, అలాగే సమగ్ర బ్యాటరీ ఆరోగ్య తనిఖీని అందజేస్తుంది, ప్రతి ప్రయాణం సురక్షితంగా మరియు సురక్షితంగా ఉండేలా చూస్తుంది. జెఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ అంబ మాట్లాడుతూ సెలవు సీజన్ యొక్క ఉత్సాహం మధ్య, మీ వాహనం అత్యుత్తమ కండిషన్లో ఉందని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యమైనది. మా సెలవు సేవా శిబిరాలు కేవలం సౌలభ్యం కంటే ఎక్కువ అందిస్తాయి; వారు సాఫీగా మరియు ఆందోళన లేని ప్రయాణానికి జీవనాధారం. శీతాకాలపు రోడ్లపై భద్రతను నిర్ధారించడం నుండి ఆ చిరస్మరణీయ హాలిడే పర్యటనల కోసం గరిష్ట పనితీరును కొనసాగించడం వరకు, మా అనుకూలమైన సేవలలో పెట్టుబడి పెట్టడం పూర్తి మనశ్శాంతికి హామీ ఇస్తుందన్నారు. డ్రైవర్లు ఉన్న కస్టమర్ల కోసం, సర్వీస్ క్యాంపులో డ్రైవింగ్ మరియు వెహికల్ మెయింటెనెన్స్కి సంబంధించిన అన్ని అంశాలను కవర్ చేసే ప్రత్యేకంగా నిర్వహించబడిన డ్రైవర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కూడా ఉంటుంది.

### ఎస్ఏఐసి మోటార్ మరియు
## జెఎస్ డబ్ల్యూ గ్రూప్ జాయింట్ వెంచర్




ఎస్ఏఐసి మోటార్, దాదావు యుఎస్ డాలర్లు 110 బిలియన్ల వార్షిక ఆదాయం మరియు 100 కంటే ఎక్కువ దేశాలలో ఉనికిని కలిగి ఉన్న గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీ మరియు విభిన్న వ్యాపారాలలో యుఎస్ డాలర్లు 23 బిలియన్ల ఆదాయాలతో భారతదేశవు ప్రముఖ ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో ఒకటైన జెఎస్ డబ్ల్యూ గ్రూప్ వ్యూహాత్మక జాయింట్ వెంచర్లోకి ప్రవేశించాయి భారతదేశంలో ఎంజి మోటార్ ట్రాన్స్ఫర్మేషన్ వృఎద్ధిని వేగవంతం చేసే లక్ష్యంలో భాగంగా లండన్లోని ఎంజికార్యాలయంలో వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్, ఎస్ఏఐసి పార్త్ జిందాల్, జెఎస్ డబ్ల్యూ గ్రూప్, షేర్ హోల్డర్ ఒప్పందం మరియు షేర్ కొనుగోలు షేర్ సబ్స్క్రిప్షన్ ఒప్పందంపై సంతకం చేశారు. మోటార్ మరియు జెఎస్ డబ్ల్యూగ్రూప్ ఆటోమొబైల్స్ మరియు కొత్త టెక్నాలజీ రంగంలో వనరులను ఒకచోట చేర్చడం ద్వారా వ్యూహాత్మక సినర్జీలను సృఎష్టిస్తాయి. జాయింట్ వెంచర్ స్థానిక సోర్సింగ్ను పెంపొందించడం, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం మరియు గ్రీన్ మొబిలిటీపై దృఎష్టి సారించి విస్తృఎత శ్రేణి వాహనాలను పరిచయం చేయడం వంటి పలు కొత్త కార్యక్రమాలను కూడా చేపట్టనుంది. ఒప్పందం ప్రకారం, సంతకం చేసినజెఎస్ డబ్ల్యూ భారతీయ జెవి కార్యకలాపాలలో 35% వాటాను కలిగి ఉంటుంది. ఎస్ఏఐసి భారతీయ వినియోగదారుపై తిరుగులేని దృఎష్టితో అద్భుతమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడానికి అధునాతన సాంకేతికత మరియు ఉత్పత్తులతో జాయింట్ వెంచర్కు మద్దతునిస్తూనే ఉంటుంది.

## హైదరాబాద్‌లో పిఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ కొత్త బ్రాంచ్



హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్, ఔత్సాహిక గృఎహ యజమానులకు ఆర్థిక ఉత్పత్తులు మరియు సేవలను అందించడానికి హైదరాబాద్లోని గచ్చిబౌలిలో తన కొత్త ప్రైమ్ శాఖను ప్రారంభించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ దాని పెరుగుతున్న కస్టమర్ బేస్కు సేవ చేయడానికి మరియు సమగ్ర హౌసింగ్ ఫైనాన్స్ సొల్యూషన్లకు ప్రాప్యతను మెరుగుపరచడానికి కంపెనీ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కంపెనీకి చెందిన ఇతర సీనియర్ అధికారులతో కలిసి రిటైల్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ దిలీప్ వైతీశ్వరన్ ఈ శాఖను ప్రారంభించారు. పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్ ఎండి పిఈఓ గిరీష్ కౌస్గి మాట్లాడుతూ, మా కస్టమర్ల అభివృఎద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి కట్టుబడి ఉన్న హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా, మేము వ్యక్తిగతీకరించిన సేవలు మరియు బలమైన డిజిటల్ సామర్థ్యాల మద్దతుతో వినూత్న గృఎహ రుణ పరిష్కారాలను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. , విస్తృఎతమైన వినియోగదారులకు. భారతదేశంలో అభివృఎద్ధి చెందుతున్న సాంకేతిక రాజధానిగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్నందున, నగరంలో వేగంగా అభివృఎద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలకు సరిపోయేలా గృఎహ సౌకర్యాల అవసరం పెరుగుతోంది. మా కొత్త బ్రాంచ్ ఒక ఫైజిటల్ ఉనికిని నెలకొల్పడానికి మా వ్యూహాన్ని పెంచుతుంది, ఇక్కడ మేము మా విస్తృఎత నెట్వర్క్ బ్రాంచ్లు నెరవేర్పు కేంద్రాలలో మా సాంకేతిక సామర్థ్యాలను ప్రభావితం చేస్తాము, తద్వారా వ్యక్తులు వారి ఇంటి యాజమాన్యం కలలను సాధించగలుగుతారన్నారు.

## కోటక్ గ్లోబల్ సర్వీస్ ఖాతా -ఒక సమగ్ర కరెంట్ ఖాతా

ముంబై 2023 – కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవా ఎగుమతి రంగం యొక్క ప్రత్యేక బ్యాంకింగ్ అవసరాలను తీర్చడానికి సమగ్ర కరెంట్ ఖాతాగా 'గ్లోబల్ సర్వీస్ అకౌంట్' ()ని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ ఉనికి, క్లయింట్లు, ఉద్యోగులతో కూడిన వ్యాపార సంస్థలు ప్రత్యేక రిలేషన్షిప్ మేనేజర్తో ఇతర వాటితో సహా ప్రాధాన్యత కలిగిన కస్టమర్ సేవ, ఫారెక్స్ మార్కెట్లు మరియు ట్రెండ్లపై అడ్వైజరీ సర్వీసెస్, ట్రేడ్ ఎక్స్పర్ట్ లకు యాక్సెస్, డిజిటల్ సొల్యూషన్స్, సమయానికి జీతాలు, విక్రేత చెల్లింపుల కోసం లెండింగ్ సొల్యూషన్స్ వంటి అనేక రకాల ఉత్పత్తులు, సేవలను యాక్సెస్ చేసేందుకు వీలు కల్పిస్తుంది. భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన వాణిజ్య శాఖ, ఏర్పాటు చేసిన ట్రస్ట్ ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ ప్రకారం, సర్వీస్ ఎక్స్ పోర్ట్ 1 రంగం 2022 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, 2023 ఆర్థిక సంవత్సరంలో323 బిలియన్లకు చేరుకొని భారత దేశం లోని మొత్తం ఎగుమతుల్లో 40%కి 26.8% వృద్ధి రేటుతో దోహదం చేస్తోంది. విభిన్న సేవలను ప్రత్యేకంగా ఎంచుకోవాల్సిన అవసరం లేకుం డా, ఒకే కరెంట్ ఖాతాలో గ్లోబల్ బిజినెస్ల కోసం కీలకమైన బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా కస్టమర్ అనుభవాన్ని సుల భతరం చేయడం కోటక్ లక్ష్యం. గ్లోబల్ సర్వీస్ ఖాతా కన్సల్టెన్సీ, సాఫ్ట్ వేర్, బిపిఓ, టూర్ ట్రావెల్, హాస్పిటాలిటీ, ట్రాన్స్ పోర్ట్ వంటి రంగాలలో అంతర్జాతీయ కార్యకలాపాలను పెంచుతూ ప్రపంచ సేవలను అందిస్తుంది.

## వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరిస్తా

- ప్రభుత్వానికి, వ్యాపారస్తులకు వారధిగా ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్
- సెంట్రల్ జోన్ చైర్మన్‌గా శిద్దా సుధీర్ కుమార్ బాధ్యతల స్వీకరణ
- ఒంగోలులో ఘనంగా సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలు
- మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వానికి, వ్యాపారస్తులకు వేదికగా ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉంటుందని సెంట్రల్ జోన్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్ వెల్లడించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వద్ద వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందని చెప్పారు. జీఎస్‌టీ, ఐటీ వంటి ఎన్నో సమస్యలను పరిష్కరించేందుకు తమ కమిటీ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపీ ఛాంబర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్‌గా శిద్దా సుధీర్ కుమార్ శనివారం బాధ్యతలను చేపట్టారు. పరిపాలనా సౌలభ్యం కోసం సెంట్రల్ జోన్‌గా చేసి జోన్ చైర్మన్‌గా శిద్దా సుధీర్ కుమార్‌ను నియమించినట్లు ఏపీ ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు వెల్లడించారు. ఆక్వా, గ్రానైట్, టెక్స్‌టైల్స్ పరిశ్రమల రంగాలకు చెందిన అన్ని సమస్యల పరిస్కారం కోసం ఈ సెంట్రల్ జోన్ కృషి చేయాలని కోరారు.

**ఘనంగా సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలు...**

ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలను శనివారం ఒంగోలులో నిర్వహించారు. ఏపీ ఛాంబర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్‌గా శిద్దా సుధీర్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సెంట్రల్ జోన్ వైస్ చైర్మన్‌గా బెనర్జీ బి. బత్తినేని బాధ్యతలు స్వీకరించారు. వి.సతీష్ బాబు ఛాంబర్స్ సెంట్రల్ జోన్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు హాజరయ్యారు. ఏపీ ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.రఘురామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, కోశాధికారి ఎస్. అక్కయ్య నాయుడు, రాయలసీమ జోన్ చైర్మన్ కె.వి. చౌదరి, బోర్డు సభ్యుడు కోటిరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







**ఛాంబర్స్‌లో సభ్యత్వంతో ఎన్నో ప్రయోజనాలు...**

ఏపీ ఛాంబర్స్ ఆఫీస్ బేరర్లు పి.భాస్కరరావు, ఎల్.రఘురామ్ రెడ్డి, బి. రాజశేఖర్,ఎస్.అక్కయ్య నాయుడు, శిద్దా సుధీర్‌కుమార్ ఏపీ ఛాంబర్స్ గురించి, దాని ప్రాముఖ్యత, దాని కార్యకలాపాలు, విజయాల గురించి మాట్లాడారు. ఛాంబర్స్‌లో సభ్యత్వం పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఏపీ ఛాంబర్స్), రాష్ట్ర స్థాయి పరిశ్రమల సంస్థ, సుమారు 1,200 మంది కార్పొరేట్ సభ్యులు, 72 అనుబంధ సంఘాల సభ్యత్వంతో సుమారు 27,000 మంది సభ్యత్వంతో ఆంధ్రప్రదేశ్ వాణిజ్యం, పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది ఏపీ రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమల సంస్థ. ఏపీ ఛాంబర్స్ అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ స్థిరమైన ఆర్థికాభివృద్ధితో వాణిజ్యం, పారిశ్రామిక వృద్ధిని పెంపొందించడం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో మద్దతు, సహకారం అందించడంలో ముందంజలో ఉంది. విధాన ఫ్రేమ్ వర్క్‌లు, మార్పులను ప్రభావితం చేయడంలో ఇది కీలక పాత్ర పోషించింది. రాష్ట్రంలో వ్యాపారాల వృద్ధిని ప్రభావితం చేసే సమస్యలను పరిష్కరించడానికి పరస్పర చర్య కోసం వేదిక. వివిధ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి సంఘాలు, సంఘాలు, ఛాంబర్‌లు ఏపీ ఛాంబర్‌లతో అనుబంధించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలకు చెందిన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఏపీ ఛాంబర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్లాస్టివిజన్ 2023




ఏప్రిల్ 1947లో ప్రారంభమైనప్పటి నుండి భారతీయ ప్లాస్టిక్ పరిశ్రమ అభివృఎద్ధిని ప్రోత్సహిస్తున్న పురాతన మరియు అతిపెద్ద లాభాపేక్షలేని అపెక్స్ బాడీగా పేరుగాంచిన ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్లాస్టివిజన్ 2023 తేదీలను ప్రకటించింది. ముంబైలోని నెస్కో ఎగ్జిబిషన్ సెంటర్లో డిసెంబర్ 7 నుండి 11వ తేదీ మధ్య జరుగుతుంది. భారతీయ సంస్థలు తమ ప్లాస్టిక్ తయారీ నైవుణ్యాన్ని ప్రదర్శించడానికి వేదికగా పనిచేస్తూ, ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్1992లో ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్గా ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి 'ప్లాస్టివిజన్ 2023'ని నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా టాప్ 5 ప్లాస్టిక్ పరిశ్రమ ఈవెంట్లలో స్థానం పొందింది, ప్లాస్టివిజన్ 2023 యొక్క 12వ ఎడిషన్ మునుపెన్నడూ లేనంత పెద్దదిగా మరియు 1,500 కంటే ఎక్కువ కంపెనీల భాగస్వామ్యాన్ని చూస్తుంది. ఈ సంవత్సరం ప్రదర్శన ఆటోమేషన్ రోబోటిక్స్, రీసైకిల్ ఫినిష్డ్ మరియు మెడికల్ హెల్త్కేర్ ఉత్పత్తుల వంటి ఆవిష్కరణలను ప్రదర్శిస్తుంది.

డానా బజార్తో పాటు ప్రత్యేక ఇండియా మోల్డ్ మరియు రీసైక్లింగ్ పెవిలియన్, మరియు స్టార్ట్-అప్ సెగ్మెంట్ కూడా ఈ సంవత్సరం ముఖ్యాంశాలు. అంతర్జాతీయ ప్రదర్శనకారులలో యుఎస్ఏ, చైనా, యుకే యుఏఈ ఈజిప్ట్, జర్మనీ, ఇరాన్, ఇటలీ, జపాన్, ఆస్ట్రియా, మలేషియా, రష్యా, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, తైవాన్, థాయిలాండ్ మరియు వియత్నాం వంటి దేశాలు ఉన్నాయి. ఎగ్జిబిషన్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, సుప్రీం పెట్రోకెమ్, హెచ్పిసిఎల్, గెయిల్, హెచ్ఎంఇఎల్ మరియు ఐఓసిఎల్ వంటి కంపెనీలు అధికారికంగా పాల్గొంటాయి, సాధారణ ప్రజల కోసం రిజిస్ట్రేషన్లు కూడా తెరవబడతాయి. అంతేకాకుండా జర్మనీ, ఇజ్రాయెల్, జపాన్, దక్షిణ కొరియా, చైనా, సౌదీ అరేబియా మరియు మరెన్నో దేశాలతో సహా కనీసం 28 దేశాల నుండి పరిశ్రమ నాయకులు మరియు కంపెనీలు ఎగ్జిబిషన్ యొక్క అంతర్జాతీయ పెవిలియన్లో పాల్గొంటారు, ఇది పాల్గొనే వారందరికీ హద్దులేని నెట్వర్కింగ్ అవకాశాలను అందిస్తుంది.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ నెక్ చైర్మన్ హర్పాల్ సింగ్, ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మనీష్ దేధియా, నాబ్ చైర్మన్ అరవింద్ మెహతా మరియు డాక్టర్ అసుతోష్ గోర్ మరియు శ్రీ చంద్రకాంత్ తురాఖియా, ప్లాస్టివిజన్ ఇండియా 2023 కో-చైర్మన్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

### నవంబర్ 2023లో
## ఏథర్ ఎనర్జీ 9,344 యూనిట్ల విక్రయం

భారతదేశం యొక్క ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారు అయిన అథర్ ఎనర్జీ నవంబర్'23లో 9344 యూనిట్లను విక్రయించింది. ఏథర్ దాని పరిధిని మరియు యాక్సెసిబిలిటీని విస్తరించడంలో గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. నవంబర్లో 100 నగరాల్లో విస్తరించి ఉన్న 11 అనుభవ కేంద్రాలతో 176 అనుభవ కేంద్రాల ఆకట్టుకునే నెట్వర్క్తో, ఏథర్ ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్లో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. దాని ఉత్తేజకరమైన ఆఫర్లలో ఏథర్ 450, భారతదేశవు అత్యంత వేగవంతమైన మరియు తెలివైన స్కూటర్లలో ఒకటిగా ప్రశంసించబడింది, ఏథర్ 450తో పాటు అందుబాటులో ఉంది. ఎక్స్పీరియన్స్ సెంటర్లు సంభావ్య కొనుగోలుదారులకు ఏదైనా ఏథర్ వాహనాన్ని టెస్ట్ రైడ్ చేసే ప్రత్యేక అవకాశాన్ని అందిస్తాయి, కొనుగోలు చేయడానికి ముందు వారి అవసరాలకు అనువైన ఫిట్ని గుర్తించడంలో వారికి సహాయపడతాయి. అథర్ యొక్క కస్టమర్-సెంట్రిక్ విధానం మరియు వినూత్న ఉత్పత్తులు దానిని ఈవీ పరిశ్రమలో ముందంజలో ఉంచుతున్నాయి.

మార్కెట్ డిమాండ్లకు అనుగుణంగా మరింత సాంప్రదాయ స్కూటర్ డిజైన్ వైవు సూక్ష్మమైన మార్పును ఏథర్ స్వీకరిస్తోంది. సీఈఓ తరుణ్ మెహతా సగర్వంగా ఈ రాబోయే మోడల్ని ప్రకటించారు, దాని వినియోగదారుల-ఆధారిత లక్షణాలను నొక్కి చెప్పారు. ఈ ప్రకటనతో పాటు, ఎలక్ట్రిక్ స్కూటర్ డొమైన్లో ఆవిష్కరణ మరియు వురోగమనం పట్ల వారి నిబద్ధతను ప్రదర్శిస్తూ, రాబోయే ఏథర్ 450 అపెక్స్ గురించి వివరించారు.



## కర్ణాటక ప్రభుత్వంతో చేతులు కలిపిన గేమ్స్ 24-7



భారతదేశంలోని ప్రముఖ ఆన్లైన్ స్కిల్ గేమింగ్ కంపెనీ గేమ్స్ 24-7, గేమింగ్ పరిశ్రమ యొక్క మొట్టమొదటి యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ 'గేమ్టెక్ యాక్సిలరేట్ - ది ఫ్యూచర్ ఆఫ్ గేమింగ్'ని ప్రారంభించడానికి కర్ణాటక ప్రభుత్వంతో చేతులు కలిపింది. కొనసాగుతున్న బెంగళూరు టెక్ సమ్మిట్ 2023లో ప్రకటించిన ఈ చొరవ, ఆన్లైన్ గేమింగ్ యొక్క డైనమిక్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు వృఎద్ధిని ఉత్ప్రేరకపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ద్వారా, గేమ్స్ 24-7వినూత్నమైన మరియు ఆచరణీయమైన పరిష్కారాలను అందించే వెంచర్లను గుర్తించడంలో మరియు మార్గదర్శకత్వం చేయడంలో సహాయపడుతుంది. ఈ సందర్భంగా కర్నాటక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బయోటెక్నాలజీ మరియు గ్రామీణాభివృఎద్ధి పంచాయత్ రాజ్ మంత్రి ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ, దేశంలో అత్యంత శక్తివంతమైన టెక్నాలజీ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలలో కర్ణాటక ఒకటిగా ఉంది మరియు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను పెంపొందించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. భారతదేశంలో ఆన్లైన్ గేమింగ్ రంగం వేగంగా అభివృఎద్ధి చెందుతోంది మరియు ఈ పరిశ్రమకు మద్దతు ఇవ్వడం చాలా కీలకం, ఇది ఉపాధి అవకాశాలను సృఎష్టించడమే కాకుండా ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది, మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది. బాధ్యతాయుతమైన ఆవిష్కరణలకు మా నిబద్ధతను పంచుకుంటూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విజయం వైపు వారి ప్రయాణంలో సాధికారతనిచ్చే గేమ్స్ 24-7తో సహకరించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు.

## కనకవల్లి హైదరాబాద్‌లో వాల్ట్ ఎగ్జిబిట్

కనకవల్లి హైదరాబాద్ ఈ సీజన్లో అద్భుతంగా అలంకరించబడిన వంశపారంపర్యమైన కంజీవరం పట్టు చీరల వాల్ట్ ఎగ్జిబిట్ను ప్రదర్శించనుంది. ఈ క్లాసిక్ ఫార్మాట్ కంజీవరమ్లు బ్రాండ్కు ప్రత్యేకమైనవి, పురాతన మోటిఫ్స్ , లేఅవుట్లు మరియు రంగుల ప్యాలెట్లను సమకాలీన సెట్టింగ్లో పునరుద్ధరిస్తాయి, ప్రతి ఒక్కటి సాంప్రదాయ నేత పద్ధతులను కలిగి ఉంటాయి. కనకవల్లి రచించిన ఈ డిజైన్-ఆధారిత కార్యక్రమం , సంప్రదాయంపై దృఎష్టి పెడుతుంది, కేవలం నమూనాలోనే కాకుండా నేత పద్ధతిలో కూడా ఇది కనిపిస్తుంది.

వాల్ట్ కంజీవరమ్ల మాస్టర్ వీవర్లు, వారి మెటీయర్లో దీర్ఘకాల శ్రేష్ఠత కోసం ఎంపిక చేయబడి, ప్రతి తరం వారి మగ్గవు వారసత్వాన్ని తదుపరి వారికి అందజేస్తూ, క్రాఫ్ట్ యొక్క చేనేత మూలాలకు కట్టుబడి ఉంటారు. మగ్గం యొక్క పెరుగుతున్న యాంత్రీకరణను ప్రతిఘటిస్తూ, కంజీవరాన్ని చిరస్థాయిగా మార్చడానికి వారు శ్రమతో కూడిన చేతి నేయడం పద్ధతులను ఎంచుకుంటారు. కనకవల్లి యొక్క వాల్ట్ కలెక్టివ్ , పండుగ మరియు ప్రత్యేక సందర్భాలలో అద్భుతమైన కంజీవరం చీరలతో దీనిని వేడుక చేసుకుంటుంది. వేదిక: ప్లాట్ నెం. 782, రోడ్ నెం. 44, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ – 500 033.



## నీటి రక్షణ కోసం విద్యార్థుల ప్రతిజ్ఞ

హైదరాబాద్ : భౌరంపేట్ లోని అంబిటస్ వరల్డ్ స్కూల్' వార్షికోత్సవ వేడుకలు షేడ్స్ పేరిట అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ సందేశాత్మక నృఎత్యాలు మరియు కళాప్రదర్శనలతో అలరించారు. ఈ సంస్థ యొక్క చిన్నారుల విభాగం అయిన 'అంబిటస్ కిడ్స్ వరల్డ్ స్కూల్' చిన్నారుల హృద్యమైన నృఎత్యాలు ఆకర్షించాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పర్యావరణ సామాజిక పాలన, టాన్లా ప్లాట్ఫామ్స్ లిమిటెడ్ డైరెక్టర్ మధుశ్రీ వేమూరి పాల్గొపాల్గొన్నారు. అంబిటస్ వరల్డ్ స్కూల్ ఫౌండర్ డైరెక్టర్ నరేంద్ర ప్రసాద్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు ఈ కార్యక్రమాన్ని తిలకించి హర్షం వెలిబుచ్చారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రాణాధారమైన నీటి యొక్క ప్రాముఖ్యతను, నీటిని కాపాడుకునే ఆవశ్యకతను తెలియజేయడానికి నీటి గీతాన్ని ఆలపించి, నీటి రక్షణ కోసం ప్రతిజ్ఞ జేయడం ఆహుతులను రంజింపజేసింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ లలితానాయుడు మాట్లాడుతూ నేటి విద్యారంగంలో విద్యార్థులను అభిరుచి ఉన్న అన్ని కళారంగాల్లో వారిలోని ప్రతిభను, సృఎజనాతను వెలికితీసి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు దిశగా అంబిటస్ వరల్డ్ స్కూల్ కృషి చేస్తుందని తెలియజేశారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంపు

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా, తన కస్టమర్లు మరియు సాధారణ ప్రజల (రూ. 2 కోట్లు మరియు అంతకంటే ఎక్కువ నుండి రూ.10 కోట్ల కంటే తక్కువ) కోసం 46 రోజుల నుండి 1 సంవత్సరం వరకు మెచ్యూరిటీ కలిగిన ఫిక్స్డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లు పెంచింది. ఈ రేట్లు 1 డిసెంబర్, 2023 నుండి అమలులోకి రానున్నాయి. బ్యాంక్ తమ ఫిక్స్డ్ డిపాజిట్ రేట్లను తక్కువ వ్యవధిలో అంటే 46 రోజుల నుండి 90 రోజుల కాలవ్యవధికి 5.25%కి, 91 రోజుల నుండి 179 రోజుల కాలవ్యవధికి 6.00%కి, 180 రోజుల నుండి 210 రోజుల కాలవ్యవధికి 6.25%కి మరియు 211 రోజుల నుండి 1 సంవత్సరం కంటే తక్కువ కాల వ్యవధికి 6.50% మరియు 1 సంవత్సరం కాలవ్యవధికి 7.25% కు పెంచింది. ఈ వడ్డీ రేట్లు లు, చిన్న మధ్యతరహా కార్పొరేట్లు, లు వృఎత్తిపరంగా స్వయం ఉపాధి పొందినవారు మొదలైన వారికి అందుబాటులో ఉంటాయి. నవంబర్ 1, 2023 నుండి అమలులోకి వచ్చేలా, బ్యాంక్ ఇప్పటికే 2 సంవత్సరాల కాలవ్యవధి కోసం రూ. 2 కోట్ల కంటే తక్కువ మొత్తానికి అన్ని డిపాజిట్ల రేటును పెంచింది. ఇక్కడ, బ్యాంక్ తన అత్యధిక వడ్డీ రేటును సూపర్ సీనియర్ సిటిజన్కు 7.90%, సీనియర్ సిటిజన్లకు 7.75% మరియు ఇతరులకు 7.25% వరకు 2 సంవత్సరాల కాలవ్యవధికి అందిస్తోంది. సవరించిన వడ్డీ రేట్లు దేశీయ, మరియు రూపాయి టర్మ్ డిపాజిట్లకు వర్తిస్తాయి.

## నవంబర్ జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు


- రూ. 167929 కోట్లు వసూలు
- 15 శాతం వార్షిక వృద్ధి
- నిరుడు నవంబర్ వసూళ్లు రూ. 145867 కోట్లు




న్యూఢిల్లీ : నవంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 1 లక్షా 67 వేల 929 కోట్ల రూపాయలుగా నమోదు అయ్యాయి. ఇది 15 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై) 24లో ఇది ఆరవ నెల, జీఎస్టీ వసూళ్లు రూ. 1.6 లక్షల కోట్లు దాటింది. ఏడాది క్రితం, నిరుడు నవంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.145,867 కోట్లు. అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ. 172003 కోట్లు. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్రం, రాష్ట్ర వాటా ఎంత? నవంబర్‌లో జీఎస్టీ రూపంలో మొత్తం రూ. 1,67,929 కోట్లు వచ్చాయి. ఇందులో సీజీఎస్టీ ఫిగర్ రూ. 30,420 కోట్లు, ఎస్జీఎస్టీ ఫిగర్ రూ. 38,226 కోట్లు, ఐజీఎస్టీ ఫిగర్ రూ. 87,009 కోట్లు. సీజీఎస్టీ కోసం ప్రభుత్వం రూ. 37,878 కోట్లు, ఐజీఎస్టీ నుండి ఎస్జీఎస్టీ వరకు రూ. 31,557 కోట్లు సెటిల్ అయింది. ఎఫ్‌వై 24లో ఇప్పటి వరకు జీఎస్‌టీ వసూళ్ల గురించి మాట్లాడితే, నవంబర్‌లో రూ. 167929 కోట్లు, అక్టోబర్‌లో రూ.1 72003 కోట్లు, సెప్టెంబర్‌లో రూ. 162712 కోట్లు, ఆగస్టులో రూ. 159068 కోట్లు, జూలైలో రూ. 165105 కోట్లు, జూన్‌లో రూ. 161497 కోట్లు, మేలో రూ. 157090 కోట్లు, ఏప్రిల్‌లో రూ. 187035 కోట్లు వసూలు అయ్యాయి. ఇది ఇప్పటి వరకు అత్యధికం. అయితే, ఈ ఏడాది నవంబర్‌లో వసూళ్లు అక్టోబర్‌లోని రూ. 1.72 లక్షల కోట్ల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత ఇది రెండవ అత్యధిక వసూళ్లుగా నమోదు కావడం విశేషం. జీఎస్‌టీ వసూళ్లపై పరోక్ష పన్ను భాగస్వామి, బిడిఒ ఇండియా హెడ్ గుంజన్ ప్రభాకరన్ మాట్లాడుతూ, నెలవారీగా వసూళ్లు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ఏడాది ప్రాతిపదికన 15 శాతం వృద్ధిని గమనించారు. పండుగల సీజన్ ఆలస్యం కావడంతో ఈసారి నవంబర్‌లో ఏడాదికి ఏడాది పెరుగుదల కనిపించింది.

## సత్యం స్కామ్ కేసులో సెబీ కీలక ఉత్తర్వులు

### వడ్డీ సహా రూ. 624 కోట్లు వసూలుకు నిర్ణయం



హైదరాబాద్ : దాదాపు 14 ఏళ్ల కిందటి సత్యం కంప్యూటర్స్ సర్వీసెస్ కేసులో సెబీ కీలక ఆదేశాలు జారీ చేసింది. సత్యం వ్యవస్థాపకుడు బి. రామలింగరాజుతో సహా నలుగురు వ్యక్తులు రూ. 624 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు నిర్ధారించి ఆ సొమ్మును వాళ్ల నుంచి వడ్డీతో సహా వసూలు చేసేందుకు సెబీ నిర్ణయించింది. ఆ నలుగురు రామరాజు, సూర్యనారాయణ రాజు, వి. శ్రీనివాస్, జి. రామకృష్ణ. దీనితో పాటు రామలింగరాజుకే చెందిన ఎస్ఆర్ఎస్ఆర్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు కూడా ఈ కేసులో బాధ్యత ఉన్నట్లు పేర్కొంది. దీని గురించి తాజాగా 96 పేజీల ఉత్తర్వులను విడుదల చేసింది సెబీ. 2009 జనవరి 7న సత్యం కంప్యూటర్ సర్వీసెస్‌లో ఖాతాల కుంభకోణం వెలుగు చూసింది. కంపెనీ ఆదాయం, వ్యయాలకు సంబంధించి తప్పుడు లెక్కలు వేసినట్లు అప్పటి సంస్థ చైర్మన్ రామలింగరాజు కూడా అంగీకరించారు. 2001 జనవరి నుంచి 2008 డిసెంబర్ మధ్య కాలంలో కంపెనీ ఆర్థిక స్థితిగతులకు సంబంధించిన సమాచారాన్ని బట్టి రామలింగరాజు, ఇతరులు కంపెనీ షేర్లలో క్రయవిక్రయాలు నిర్వహించి లాభపడ్డారని విశ్లేషించింది సెబీ. ఇది మొత్తం రూ. 624 కోట్లు అని పేర్కొంది. అందువల్లే ఈ సొమ్ము 2009 జనవరి 7 నుంచి 12 శాతం వడ్డీతో చెల్లించాలని ఆదేశించింది. 2018 అక్టోబర్, నవంబర్‌లో ఇచ్చిన రెండు ఉత్తర్వుల్లో రామలింగరాజు సహా ఆయన సహచరులు అక్రమంగా ఏ మేరకు లబ్ధి పొందిందీ వివరించింది. ఆ ఉత్తర్వులను శాట్ (సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్) ఈ సంవత్సరం ఫిబ్రవరిలో నిలిపివేసింది.



# సూర్యుడికి మరింత చేరువగా ఉపగ్రహం

- ఆదిత్య ఎల్1 ప్రయాణంలో మరో మైలురాయి
- సూర్యుడి గురించి కీలక సమాచారం వెల్లడి
- సూర్యుడి దిశగా సాగుతున్న ఆదిత్య ఎల్ 1
- సౌర గాలులను రికార్డ్ చేసిన ఉపగ్రహం
- జనవరి 7 నాటికి ఎల్1 పాయింట్‌కు మిషన్



బెంగళూరు : సూర్యుడి గురించి అధ్యయనానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తొలిసారిగా చేపట్టిన ఆదిత్య ఎల్1 మిషన్ తన ప్రయాణంలో మరొక కీలక మైలురాయికి చేరుకుంది. ఈ ఉపగ్రహంలోని ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ తన ఆపరేషన్స్ ప్రారంభించినట్లు ఇస్రో తాజాగా వెల్లడించింది. ఈ పేలోడ్‌లోని రెండు పరికరాల పరిశోధనలు కొనసాగుతున్నాయని, సౌర గాలులను అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. వాటిలో సూపర్ థర్మల్, ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్ సెప్టెంబర్ 10న, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రోమీటర్‌ను నవంబర్ 2న యాక్టివేట్ చేశారు. ఆ పరికరాల కార్యకలాపాలు ఎటువంటి ఆటంకమూ లేకుండా సజావుగా సాగుతున్నాయని ఇస్రో వెల్లడించిది. స్విస్‌లోని రెండు సెన్సార్లు 360 డిగ్రీల్లో తిరుగుతూ సూర్యుడి గురించి పరిశీలిస్తున్నాయి. ఇవి గత నెలలోని రెండు తేదీల్లో సోలార్ విండ్ అయాన్లు, ప్రైమరీ ప్రోటాన్స్, ఆల్ఫా పార్టికల్స్‌ను విశ్లేషించినట్లు ఇస్రో తెలియజేసింది. ఈ సెన్సార్ సేకరించిన ఎనర్జీ హిస్టోగ్రామ్‌ను పరిశీలించిన తరువాత ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో కొన్ని వైవిధ్యాలు ఉన్నట్లు గుర్తించామని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఈ తాజా విశ్లేషణతో సౌర గాలుల లక్షణాలపై సుదీర్ఘంగా నెలకొన్న ఎన్నో సందేహాలకు సమాధానాలు లభ్యమయ్యే అవకాశం ఉందని ఇస్రో వివరించింది. అంతే కాకుండా, సౌర గాలుల్లో అంతర్లీనంగా ఉండే ప్రక్రియలు, భూమిపై అవి ఎటువంటి ప్రభావం చూపుతాయనే అంశంపై సమగ్ర పరిశోధనలకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపింది. అలాగే, లాగ్రాంజ్ పాయింట్ వద్ద చోటు చేసుకునే కరోనల్ మాస్ ఎజెక్షన్ (సీఎంఈ)పై ఒక అవగాహనకు రావచ్చని వెల్లడించింది. కాగా, సెప్టెంబర్ 2న సూర్యుడిపై అధ్యయనం కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య - ఎల్ 1 నాలుగు నెలల సుదీర్ఘ ప్రయాణం దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ ఉపగ్రహాన్ని ఎల్1 పాయింట్‌లో ప్రవేశపెట్టే ప్రక్రియ వచ్చే జనవరి 7 నాటికి పూర్తవుతుందని ఇటీవల ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ పేర్కొన్నారు. భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్-1కి ఆదిత్య- ఎల్1 చేరుకున్న తరువాత దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ నిరంతరం సూర్యుడిని అధ్యయనం చేస్తుంది. అంతర్జాతీయ సైంటిఫిక్ కమ్యూనిటీ సేకరించిన డేటా అన్వేషణపై మరింత ఆసక్తి పెంచుతుండగా క్లిష్టమైన సౌర గాలులు, భూమిపై దాని ప్రభావాల గురించి విస్తృతమైన సమాచారం ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉంది. ఈ పరిశోధనలు సౌర దృగ్విషయాలపై మన అవగాహనకు గణనీయంగా దోహదపడతాయని, అంతరిక్ష వాతావరణ అంచనా సామర్థ్యాలను మెరుగుపరుస్తాయని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కృష్ణా జలాలపై కేంద్రం వీడియో కాన్ఫరెన్స్

- హాజరైన ఏపీ సీఎస్
- నాగార్జున సాగర్ వివాదం పరిష్కారానికి కేంద్రం ప్రయత్నాలు
- నిన్న జల శక్తి శాఖ వీడియో కాన్ఫరెన్స్
- తెలంగాణ ప్రభుత్వం నీటిని మితిమీరి వాడుతోందన్న ఏపీ సీఎస్



న్యూఢిల్లీ/ అమరావతి : నాగార్జున సాగర్ ప్రాజెక్టు వివాదం నేపథ్యంలో కేంద్రం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి, కేఆర్ఎంబీ అధికారులు నిర్వహించిన ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి హాజరయ్యారు. సీఎస్ జవహర్ రెడ్డి ఏపీ తరఫున పలు అంశాలను జల శక్తి శాఖకు వివరించారు. కృష్ణా జలాల పంపిణీ, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై ఆయన వివరణ ఇచ్చారు. విద్యుదుత్పత్తి కోసం తెలంగాణ ప్రభుత్వం నీటిని విచక్షణ రహితంగా వాడుతోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి వాడకానికి తెలంగాణ ప్రభుత్వానికి ఒక పరిమితి అంటూ లేకుండా పోయిందని కేంద్రానికి జవహర్ రెడ్డి వివరించారు. శ్రీశైలం డ్యామ్ నుంచి విద్యుదుత్పత్తి కోసం విడుదల చేసిన నీటిని మళ్లీ నాగార్జున సాగర్ నుంచి సాగుకు వాడుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇలా రెండు విధాలుగా తెలంగాణ ప్రయోజనం పొందుతోందని ఆయన చెప్పారు. ఏపీ వాడుకోవలసిన నీటిని తెలంగాణ వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. ఏపీ వాటా నీటిని శ్రీశైలం నుంచి వాడుకునే పరిస్థితి ఉండడం లేదని కేంద్రం దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ చేతుల్లో ఉండగా, ఎడమ వైపున ఉన్న విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ తీసేసుకుందని సీఎస్ జవహర్ రెడ్డి వివరించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి వైపు భాగం ఏపీ భూభాగంలోనే ఉందని, ఆ భాగాన్ని కూడా తెలంగాణ తన అధీనంలోకి తీసుకుందని ఆయన ఆరోపించారు. నీటి విడుదల కోసం తెలంగాణకు విజ్ఞప్తులు చేయవలసి వస్తోందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో, నాగార్జున సాగర్ వద్ద ఏపీ భూభాగంలోని కుడి వైపు ప్రాంతాన్ని తాము అధీనంలోకి తీసుకుంటామని సీఎస్ కేంద్ర జల శక్తి శాఖకు సూచించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సూచనల మేరకే నీటిని విడుదల చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

కృష్ణా నదీ ప్రాజెక్టులపై రాష్ట్రాల పరిధిని కేఆర్ఎంబీ నిర్ణయించాలని జవహర్ రెడ్డి కోరారు. అప్పటి వరకు నాగార్జున సాగర్ వద్ద పోలీసులను మోహరిస్తామని ఆయన వెల్లడించారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు తాము గతంలోనే అంగీకరించామని, కానీ ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసిందని ఆయన తెలిపారు. తాగునీటి అవసరాలకు 5 టీఎంసీల నీరు అవసరం అని ఇండెంట్ ఇచ్చామని చెబుతూ, ఏపీ ఇండెంట్‌పై కేఆర్ఎంబీ త్వరగా నిర్ణయం తీసుకోవాలని సీఎస్ జవహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగర్ నుంచి నీటి నిలుపుదలకు అంగీకరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ నెల 6న ఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరవుతామని జవహర్ రెడ్డి వెల్లడించారు.

# అమ్ముడు పోయే నేతలను రాళ్లతో కొట్టండి



- ప్రజా తీర్పును ప్రజాప్రతినిధులు గౌరవించాలి
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయవద్దు
- అన్ని పార్టీలు టికెట్లు అమ్ముకున్నాయి
- పార్టీ మారే నేతలను గమనించడానికి యాక్షన్ టీం ఏర్పాటు చేయాలి
- పదేళ్లలో అవినీతి శృతి మించింది
- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జర్నలిస్టులు నడుం బిగించాలి
- తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకుండా ఏ రాజకీయ పార్టీకి సరైన విధంగా మెజారిటీ రాకపోతే ఇతర పార్టీలో గెలుపొందిన ఎమ్మెల్యేలు మరో పార్టీలోకి చేరకుండా అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత పౌరులపై జర్నలిస్టులపై ఉందని మేధావులు ప్రకటించారు. పదేళ్ళ పాలనపై తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ వి ఎం లలో దాగి ఉంది. రేపు ఫలితాలు వచ్చాక ఏం చేద్దాం అనే అంశంపై శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు సతీష్ కమాల్, ప్రధాన కార్యదర్శి బి.అమరేందర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఐఏఎస్ అధికారి అకునూరీ మురళి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అందరూ విజ్ఞతతో ఓటు హక్కుని వినియోగించుకున్నారు. కానీ కెసిఆర్ 40 సీట్లు వాస్తే చాలు మిగతా సీట్లు కొనుకోవచ్చు అనే ధీమాతో ఉన్నాడు..అన్ని పార్టీలు కూడా ఇదే తరహా ఆలోచనలో ఉన్నాయి.. రేపు ఫలితాల అనంతరం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి డబ్బు ఆశ చూపి సీట్లు కొనుక్కోవడానికి చూస్తారు ప్రజల చేత ఎన్నుకోబడి డబ్బుకోసం వేరే పార్టీలోకి వెళ్లే వారిని అడ్డుకోవాలి అన్నారు. అవినీతి పరులపై ఈడి లాంటివి ఉపయోగించే మోడీ..అంబానీ , అధాని అవినీతి చేసిన ఈడి ఉండవు తొమ్మిదినర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం లో ఎంతో అవినీతి జరిగింది. కానీ బిఅర్ఏస్ పై ఈడి ఉండదు..ఎందుకంటే వీళ్ళందరూ ఒకటే అని అన్నారు. పార్టీ ఫిరాయింవులు జరగకుండా వెయ్యి మందితో యాక్షన్ టీమ్ ను ఏర్పాటు చేయాలి ఒక 10 జిల్లాల్లో 15 టీంలు పెట్టాలి ఎవరిపైన అనుమానం ఉన్న వల్ల ఇంటికి వెళ్ళి అడ్డగించలి అన్నారు.

సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీల దొంగలు టిక్కెట్లు అమ్ముకున్నారు.. ఓటమి భయంతో చాలా మంది డబ్బు పంపిణీ చేశారు , మెయిన్ స్ట్రీమ్ మీడియాను కొనేశారు అని ఆరోపించారు . గవర్నర్ దగర ఉన్న వాళ్ళు అందరూ కెసిఆర్ మనుషులే , తొమ్మిదినర సంవత్సరాల్లో కెసిఆర్ కనీసం కనిపించలేదు ఎన్నికల సమయం బైటికి వచ్చాడు.. ఢిల్లీలో కొందరు నిద్రపోతున్న వాళ్ళు ఇక్కడ ఎంజరిగిన పట్టించుకోరు..రాష్ట్రం లో మేదిగడ్డ లో జరుగుతున్న అవినీతి అంత వాళ్లకు తెలుసు కానీ కెసిఆర్ నీ ఏం చేయరు. ఎక్కడ ఏమి జరిగినా సోషల్ మీడియా తోనే ప్రజలు ప్రభావితం అయ్యారు. ఈ రెండు రోజుల కూడా అందరూ కళ్ళలో ఒత్తులు పెట్టుకోవాలి .. ఏది జరిగినా సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలియజేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని మనమే కాపాడుకుందాం అని తెలిపారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొనడానికి ఒకరు, అమ్ముడు పోవడానికి ఒకరు ప్రసిద్ధులు ఉన్నారు. వారి వృాఎద్ధి తప్ప నియోజక అభివృద్ధి ఎలాంటి వారిలో ఎవరికీ లేదు. పదేళ్ల కాలంలో ఉద్యమంలో ఉన్న వారు, ఎన్నికల తీరు అవినీతి పాకింది. నియంత్రించాలని తెలంగాణ ఉద్యమం కంటే ఎక్కువ పౌర సమాజం పోరాడాలి ఎన్నికల సమయంలో పౌర సమాజం ఓటు వేయడంపై చేసిన ప్రయత్నం అభినందీయం అన్నారు. అమ్ముడు పోవడం, కోదండం సాధారణం గా భావించకుండా అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు.

మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ రెడ్డి, పాసిం యాదగిరి, తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ విఠల్ (జర్నలిస్ట్), పృాఎధ్విరాజ్ యాదవ్, మహిపాల్ యాదవ్, సగారా బేగం, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీఎస్పీ నాయకులు విజయ్ ఆర్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, వాటర్ వర్క్స యూనియన్ నాయకులు సురేష్ కుమార్, ఓబీసీ నాయకులు ఆళ్ల రామకృాఎష్ణ, కాళోజి టీవీ అధినేత దాసరి శ్రీనివాస్, ఒకే టీవీ అధినేత జర్నలిస్టు శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను బొంద పెట్టేందుకే కాంగ్రెస్‌కు మద్దతు

- సకల జనుల సమ్మెలో ఆర్టీసీ పాత్ర కీలకం
- టీఆర్ఎస్ ప్రభుత్వంలో అవమానం
- తెలంగాణ ఇచ్చిన పార్టీని గెలిపించాలని ఆర్టీసీ కార్మికులు ప్రచారం చేశారు
- 43 వేల మంది ఆర్టీసీ కార్మికులతో ఆడుకున్నారు
- ఆర్టీసీ కార్మికుల తగిలి ప్రభుత్వం పోతుంది
- ఆర్టీసీ జేఏసీ చైర్మన్, టిఎంయు అధ్యక్షుడు అశ్వద్ధామ రెడ్డి





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ బొంద పెట్టేందుకే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించామని ఆర్టీసీ జేఏసీ చైర్మన్, వ్యవస్థాపక అధ్యక్షులు అశ్వద్ధామ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం నాయకత్వంలో సకల జనుల సమ్మెకు పిలువునివ్వగా 43 రోజులపాటు ఆర్టీసీ చక్రాన్ని కదలలేని విధంగా ఉద్యమం చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులకు దక్కుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆర్టీసీ కార్మికులను అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది ఉద్యమకారుల పోరాటం 1200 మందికి పైగా బలిదానంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీకే మోసం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ నిరంకుశ అహంకార ఆధిపత్య వ్యవహార శైలితో ఎంతో మంది ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి రాకుండా ఉండేందుకే తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి నలబై మూడు వేల మంది ఆర్టీసీ కార్మికులు బీఆర్ఎస్ ను ఓడించేందుకు కంకణ బద్ధులై పని చేశారని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల ఉసురు తగిలి ప్రభుత్వం పతనమవుతుందన్నారు. టిఆర్ఎస్ ను గద్దె దించేందుకు ఏఐసీసీ సీనియర్ నాయకులు జయరాం రమేష్ ను కలిసి మద్దతు ప్రకటించామని తెలిపారు.తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కోదండరాం నాయకత్వంలో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సమయంలో సకల జనుల సమ్మె, సాగరహారం, సహాయ నిరాకరణ, సమర దీక్ష, మిలియన్ మార్చ్, వంటా వార్పు, ధూమ్ ధాంలు, సభలు, సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, మేధావులతో చర్చోప చర్చలు, బహిరంగ సభల్లో ఆర్టీసీ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. నిరంతర తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో కీలకంగా ఉండేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత అవమానాలకు గురై ఆత్మహత్యలు చేసుకున్న దౌర్భాగ్య పరిస్థితి ఆర్టీసీ కార్మికులకు వచ్చిందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆర్టీసీ కార్మికుల జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియాలన్న ఉద్దేశంతో తాము ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా భారత రాష్ట్ర సమితి రాజకీయంగా బొంద పెట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అశ్వద్ధామ రెడ్డి తెలిపారు. ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ కు మద్దతునిచ్చి అధికారంలోకి తీసుకువస్తే భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికులతో పాటు తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు తాము ఓటు వేయడంతో పాటు కుటుంబ సభ్యులు బంధు మిత్రులతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించి గెలిపించడానికి పూనుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం కృాఎషి చేసిన ఆర్టీసీ కార్మికులను ఈ సందర్భంగా అభినందించారు.

అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ఠకు

# 6000 మంది అతిథులు

- జనవరి 22న అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం
- దేశం నలుమూలల నుంచి హాజరు కానున్న సాధు సంతులు
- పోస్టు ద్వారా తొలి ఆహ్వానపత్రిక అందుకున్న మహంత్ విష్ణుదాస్



అయోధ్య : అయోధ్యలో నిర్మించిన రామాలయంలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి 600 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు శ్రీరామ్ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపింది. జనవరి 22న అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరగనున్నది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కానున్న వారిలో సాధు సంతులు, ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సహా పలువురు వీవీఐపీలు ఉన్నారు. పోస్టు ద్వారా ఆహ్వానపత్రికలు పంపడంతో పాటు వాట్సాప్ ద్వారా పీడీఎఫ్ ఫైళ్లు కూడా పంపించారు. అతిథులు తమ ఆధార్ కార్డులను విధిగా తీసుకువెళ్లవలసి ఉంటుంది. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానిస్తారు. మెగా ప్రాణ ప్రతిష్ఠకు రాముడి ఆశీర్వాదంతో తనకు తొలి ఆహ్వాన పత్రిక అందిందని మహంత్ విష్ణు దాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి సాధు సంతులు వస్తున్నట్లు తెలిపారు.

# మా జోలికొస్తే మీ నిఘా ఉపగ్రహాలను కూల్చేస్తాం

- మా అంతరిక్ష ఆస్తులపై దాడులు సహించం
- వాటిని యుద్ధ ప్రకటనగా భావిస్తాం
- అమెరికాకు ఉత్తర కొరియా హెచ్చరిక
- క్రితం వారం కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగం



ప్యాంగ్యాంగ్ : ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ అగ్ర దేశం అమెరికాకు హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా తమ జోలికి వస్తే ఊరుకునేది లేదని కిమ్ హెచ్చరించారు. ఇటీవల ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని ప్రయోగించడంతో దానిని ఉద్దేశించి అంతరిక్ష ప్రయోగాల ద్వారా ఎదురయ్యే ముప్పును అన్ని మార్గాల ద్వారా ఎదుర్కొంటాం అని అమెరికా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ఉత్తర కొరియా రక్షణ శాఖ తాజాగా స్పందించింది. 'మా అంతరిక్ష ఆస్తులపై అమెరికా దాడులకు ప్రయత్నిస్తే మేము ఆ దేశ నిఘా శాటిలైట్లను ధ్వంసం చేస్తాం. అటువంటి చర్యలను యుద్ధ ప్రకటనగా భావిస్తాం' అని అమెరికాను ఉత్తర కొరియా హెచ్చరించింది. కాగా, నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలో ప్రవేశపెట్టేందుకు కిమ్ ప్రభుత్వం గతంలో రెండు సార్లు ప్రయత్నించి విఫలమైంది. ఈ నెల ప్రారంభంలో రష్యా సహకారంతో శాటిలైట్ ప్రయోగాన్ని విజయవంతం చేసింది. ఈ నిఘా ఉపగ్రహ ప్రయోగం గత వారం జరిగింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ లాంచింగ్‌ను వీక్షించారు. ఈ ప్రయోగంతో దక్షిణ కొరియా, జపాన్, అమెరికా దేశాలు తమ సైన్యాన్ని అప్రమత్తం చేశాయి. రోదసీ ప్రయోగాల ద్వారా ఎదురయ్యే ముప్పును వివిధ మార్గాల ద్వారా ఎదుర్కొంటామని అమెరికా ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తర కొరియా అమెరికా ప్రకటనపై స్పందించింది. తమ జోలికి రావద్దని వార్నింగ్ ఇచ్చింది.

# శభాష్ సత్యం శ్రీరంగం

- కూకట్ పల్లిలో నీ పనితీరు బేష్
- సత్యం శ్రీరంగంను అభినందించిన రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి కూకట్ పల్లి నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం అభినందించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నప్పటికీ రాజకీయ వ్యూహంలో భాగంగా బండి రమేష్ కు కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృాఎషి చేసిన సత్యం శ్రీరంగంను కూకట్ పల్లి నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ గా నియమించారు. బండి రమేష్ గెలువు కోసం విశేషంగా కృాఎషి చేసిన సత్యం శ్రీరంగంను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ రథ సారధి, తెలంగాణ ప్రజల్ని బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేస్తున్న ప్రియతమ నాయకులు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ను సత్యం శ్రీరంగం అభినందనలు తెలిపారు.

# ఈసీ పచ్చ జెండా

- తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ
- చెల్లించేందుకు అనుమతి ఇచ్చిన సీఈసీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ చెల్లించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. అయితే ఒక డీఏ విడుదలకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈసీని కోరింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం, ఈసీ మధ్య చర్చలు జరిగాయి. డీఏ చెల్లింపు ఆలస్యమైందని చెప్పగా ఒక డీఏ విడుదలకు ఎలాంటి అభ్యంతరం లేదని ఈసీ చెప్పడంతో ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలో ఒక డీఏ చెల్లించనున్నారు.గతంలో డీఏల చెల్లింపు విధానంపై ఈసీ ఆరా తీసింది. ఎన్నికల సమయంలో ఇప్పుడెందుకు డీఏ ఇవ్వాలనుకుంటున్నారని సైతం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ప్రశ్నించింది. ఉద్యోగులకు మూడు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని, అనుమతి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఈసీకి విజ్ఞప్తి చేసింది. తాజాగా రాష్ట్రంలో ఎన్నికలు ముగియడంతో ఒక డీఏ విడుదల చేయవచ్చునని, అందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. ఉద్యోగ సంఘాలు సైతం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా డీఏ కోసం ఈసీని కోరారు. దాంతో ఎట్టకేలకు ఒక డీఏ విడుదలకు అనుమతి ఈసీ ఇచ్చింది.

ప్రతి 20 నిమిషాలకు ఒక రౌండ్ లెక్కింపు పూర్తి

# చార్మినార్ రిజల్ట్ ఫస్ట్

మధ్యాహ్నం 1 గంటకల్లా అన్ని సీట్లపై స్పష్టత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కౌంట్ డౌన్ మొదలైంది. డిసెంబర్ 3 ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారభం కానుంది. ఉదయం 8 గంటల నుంచి 8.30 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను కౌంట్ చేస్తారు. కాగా, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల కల్లా చార్మినార్ సెగ్మెంట్ ఫలితం వెలువడనుంది. మధ్యాహ్నం ఒంటి గంటకల్లా రాష్ట్రంలోని అన్ని స్థానాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.తెలంగాణలో మొత్తం ఓట్ల సంఖ్య 3,26,02,793 కాగా, వీరిలో 2,32,59,256 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోటీలో ఉన్న 2290 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా ఆదివారం సాయంత్రంలోగా తేలనుంది. ఈవీఎంల ఓట్ల లెక్కింపు మొదలైన ప్రతి 20 నిమిషాలకు ఒక రౌండ్ పూర్తయ్యే అవకాశం ఉంది. కూకట్పల్లి, ఉప్పల్, మల్కాజిగిరి, పఠాన్ చెరు నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలు 400కుపైగా ఉండటంతో ఇక్కడ మాత్రం 20 టేబుల్స్ ఏర్పాటయ్యాయి. రాజేంద్రనగర్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం, మేడ్చల్ నియోజకవర్గాల్లో 500కుపైగా పోలింగ్ కేంద్రాలుండటంతో 28 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ప్రతి ఈవీఎంను మూడుసార్లు లెక్కిస్తారు.నవంబర్ 30న ఎన్నికలు ముగిసిన నాటి నుంచి ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలలో భద్రతపర్చారు.




# కర్బన ఉద్గారాలను తగ్గించేలా

# గ్రీన్ క్రెడిట్ ఇనిషియేటివ్

## ఐక్యరాజ్యసమితి వాతవరణ సదస్సు కాప్-28లో ప్రధాని

## ప్రకృతి విపత్తులతో భూగోళానికి పెనుముప్పుందని హెచ్చరిక

**గత శతాబ్ద కాలంలో జరిగిన పొరపాట్లను సరిచేసుకోవడానికి ప్రపంచానికి ఎక్కువ సమయం లేదు. కేవలం మన ప్రయోజనాలు మాత్రమే కాపాడుకోవాలన్న మానవాళి వైఖరి అంతిమంగా భూగోళాన్ని చీకట్లోకి నెట్టేస్తుందన్న ఆందోళన సర్వత్రా ఉంది. ప్రధానంగా . వాతావరణ మార్పులు, తద్వారా ప్రకృతి విపత్తులతో భూగోళానికి పెనుముప్పు పొంచి ఉందని, వాటి దుష్ఫలితాలు ఇప్పటికే కనిపిస్తున్నా మానవాళి ఇప్పటికీ గుణపాఠాలు నేర్చుకుండా పోయింది. ప్రపంచానికి సవాలు విసురుతున్న కర్బన ఉద్గారాలను ప్రజల భాగస్వామ్యం ద్వారా తగ్గించుకోవడానికి 'గ్రీన్ క్రెడిట్ ఇనిషియేటివ్' కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ప్రకటించారు. యూఏఈలోని దుబాయ్‌లో జరిగిన కాప్-28లో ఐక్యరాజ్యసమితి వాతవరణ సదస్సు 'కాప్-33'ని 2028లో భారత్‌లో నిర్వహిస్తామని ప్రతిపాదించారు. కాలుష్యం, విపత్తుల నుంచి భూగోళాన్ని కాపాడుకొనే చర్యలను వెంటనే ప్రారంభించాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా 'గ్రీన్ క్రెడిట్ ఇనిషియేటివ్'ను ప్రస్తావించారు. . వ్యాపారాత్మక ధోరణికి భిన్నంగా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సాగే ఇందులో పాలుపంచుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలలోకి వెళితే....**







2028లో భారత్‌లో కాప్–33 సదస్సును నిర్వహించాలని ప్రతిపాదించారు ప్రధాని నరేంద్ర మోదీ. దుబాయిలో జరుగుతున్న ప్రపంచ వాతావరణ సదస్సు (కాప్–28 సదస్సు)లో ప్రధాని మోదీ ప్రారంభ ప్రసంగం చేశారు. 2030 నాటికి ఉద్గారాల తీవ్రతను 45 శాతం తగ్గించడమే భారతదేశ లక్ష్యమని ఆయన తెలిపారు. శిలాజయేతర ఇంధనం వాటాను 50 శాతానికి పెంచాలని భారత్ నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు మోదీ. 2070 నాటికి నికర సున్నా లక్ష్యం దిశగా ముందుకు వెళ్తామని ప్రధాని చెప్పారు. వాతావరణ మార్పుల విషయంలో ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్‌కు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంపన్న దేశాలు సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**జీవావరణ శాస్త్రం, ఆర్థిక వ్యవస్థ మధ్య సమతుల్యత**

"భారత్ నేడు ప్రపంచం ముందు జీవావరణ శాస్త్రం, ఆర్థిక వ్యవస్థ మధ్య సమతుల్యతకు అద్భుతమైన ఉదాహరణను అందించింది. ప్రపంచంలోని 17శాతం జనాభాకు భారత్ నిలయంగా ఉన్నప్పటికీ, కర్బన ఉద్గారాల విడుదలలో 4 శాతం కంటే తక్కువగా ఉంది ఎన్‌డిసి లక్ష్యాలను చేరుకునే మార్గంలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటి." – నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**ఏకైక దేశాధినేత మోదీనే!**

ప్రధాని మోదీ అరుదైన గౌరవాన్ని పొందారు. కాప్ 28 సదస్సులో ప్రారంభ ప్రసంగం చేశారు. కాప్ సదస్సు అధ్యక్షుడు సుల్తాన్ అల్ జాబ్, యుఎన్‌సిఎఫ్‌ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి స్టెమన్ స్టెయిల్తో కలిసి ప్రారంభ ప్లీనరీలో పాల్గొన్న ఏకైక దేశాధినేత మోదీనే.

**దేశాధినేతలతో మర్యాదపూర్వక భేటీలు!**

ప్రపంచ వాతావరణ సదస్సుకు హాజరైన ప్రధాని మోదీ.. పలు దేశాల అధినేతలను పలకరించారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్తో మోదీ సంభాషించారు. భారత్– బ్రిటన్ స్నేహం రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడుతుందని మోదీ ట్వీట్ చేశారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఖలీఫాతో మోదీ మాట్లాడారు. బహ్రెయిన్‌తో బలమైన, శాశ్వతమైన సంబంధాలను భారత్ ఎంతో విలువైనదిగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. ఉజ్బెకిస్తాన్, తజికిస్తాన్ అధ్యక్షులతోనూ ప్రధాని సంభాషించారు. ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ ఐజాక్ హెర్జోగ్తో మోదీ సమావేశమయ్యారు. వాతావరణ సదస్సులో ప్రధాని మోదీ ఆయన వివిధ దేశాధినేతలతో చర్చలు జరిపారు. మెలోనితో పాటు, ప్రధాని నరేంద్ర మోదీ.. బ్రిటన్ ప్రధాని రిషి సునక్, బ్రెజిల్ ప్రధాని లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్, బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌లను కూడా కలిశారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌తోనూ ప్రధాని మోదీ సమావేశమయ్యారు. వాతావరణ లక్ష్యాలను సాధించడంలో భారతదేశం చేపట్టే కార్యక్రమాలు, పురోగతిని ప్రధాని మోదీ వివరించారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించడానికి గ్రీన్ క్రెడిట్స్ ఇనిషియేటివ్‌లో చేరాలని ప్రపంచ నాయకులను ప్రధాని మోదీ కోరారు. కాప్–28 శిఖరాగ్ర సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ను కూడా కలిశారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. కాప్–28 శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడంపై ప్రధాన మంత్రి మోదీ వారిని అభినందించారు. వచ్చే నెలలో భారత్‌లో జరగనున్న వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్‌కు యూఏఈ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ను ప్రధాని ఆహ్వానించారు.



## భారత్ కట్టుబడి


పర్యావరణ మార్పులను ఎదుర్కోనేందుకు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన విధానాలకు భారత్ కట్టుబడి ఉంది.. అందుకే.. 2028లో ఈ కాప్–33 సదస్సును భారత్‌లో నిర్వహించాలని ఈ వేదిక మీద ప్రతిపాదిస్తున్నా . ఈ సందర్భంగా ప్రజల భాగస్వామ్యంతో కర్బన ఉద్గారాలను తగ్గించే గ్రీన్ క్రెడిట్ ఇనిషియేటివ్ ప్రోగ్రామ్ ఆరంభించాలన్నది నా అభిలాష.. తక్కువ జనాభా కలిగిన దేశాలతో పోలిస్తే భారత్‌లో కర్బన ఉద్గారాల స్థాయి చాలా తక్కువ. ప్రపంచ జనాభాలో 17శాతం భారత జనాభానే. కానీ, కర్బన ఉద్గారాల్లో మా దేశ వాటా కేవలం 4శాతమే

**– ప్రధాని మోడీ**

**ఏమిటీ సదస్సు?**

వాతావరణ మార్పులతో ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి విపత్తులు అధికమవుతున్నాయి. వీటిని అరికట్టడానికి, పర్యావరణ మార్పులపై కార్యాచరణ రూపొందించటానికి 'యునైటెన్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆఫ్ క్లైమేట్ ఛేంజ్ (యుఎన్‌ఎఫ్‌సీసీ)' పేరుతో ఐరాస ఓ వేదికను ఏర్పాటుచేసింది. ఇందులో భాగస్వామ్యమైన సుమారు 200 దేశాల వార్షిక సమావేశాన్ని కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్ (కాప్)గా పిలుస్తున్నారు. తొలి సదస్సు 1995లో బెర్లిన్‌లో జరగ్గా, నిరుడు కాప్–26ను యునైటెడ్ కింగ్‌డమ్‌లోని గ్లాస్గోలో నిర్వహించారు. ఉష్ణోగ్రతలు పెరిగితే సగం మానవాళికి ముప్పు? ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడున్న ఉష్ణోగ్రతలు.. పారిశ్రామిక విప్లవానికి ముందునాటి సగటు ఉష్ణోగ్రతలకు ఎట్టిపరిస్థితుల్లోనూ 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర పెరగరాదని, అదే జరిగితే సగం మానవాళికి ముప్పు తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ అంశంపై కాప్‌లో చర్చించి, ఉష్ణోగ్రతల కట్టడికి కార్యాచరణ రూపొందిస్తారు. అయితే పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలను ఉన్నపళంగా పర్యావరణహిత చర్యలు చేపట్టడం మాత్రం అంత సులభంకాదు. ఉదాహరణకు బొగ్గుపై ఆధారపడ్డ పరిశ్రమలనే చూసుకుంటే.. వాటిని ఇప్పటికిప్పుడు మూసేయడం కష్టం. అలాంటి దేశాలకు సంపన్న దేశాలు ఆర్థికంగా, సాంకేతికంగా ప్రత్యామ్నాయాల దిశగా సాయం చేయాల్సి ఉంటుంది. ఈసారి ఈజిప్టులో జరిగే సదస్సులో అభివృద్ధి చెందిన దేశాలు చేసే ఆర్థిక సాయంపై తీర్మానాలే కీలక అజెండా. గతంలో విచ్చలవిడిగా పర్యావరణాన్ని దెబ్బతీసిన అమెరికా, ఐరోపా వంటి సంపన్న దేశాలు.. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాయం చేయాలని భారత్, బ్రెజిల్ తదితర దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. హామీలన్నీ నీటి మూటలే .





# సూర్య సినిమా

# సలార్: పార్ట్ 1: సీజ్ ఫైర్ ట్రైలర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న భారీ బడ్జెట్ మూవీ సలార్: పార్ట్ 1: సీజ్ ఫైర్. స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలు పెంచుకుంటూ వస్తోన్న ఈ మూవీ ఎక్స్‌పెక్టేషన్స్ టీజర్ రిలీజ్ తర్వాత ఆకాశాన్నంటాయి. ట్రైలర్ రిలీజ్ డేట్ ప్రకటించినప్పటి నుంచి అభిమానులు, ప్రేక్షకుల్లో ఎగ్జయిట్మెంట్ మరింత పెరిగింది. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఎలా ఉండబోతుందోనని అందరూ ఆత్రుతగా ఎదురు చూడసాగారు. ఎట్టకేలకు అందరి ఎదురు చూపులు ఫలించాయి. పార్ట్ 1: సీజ్ ఫైర్ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. యాక్షన్ ప్యాక్డ్, థ్రిల్లింగ్, మాస్ అంశాల కలయికగా ఉన్న ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్‌ను ఆయన అభిమానులు, సినీ లవర్స్ ఎలా చూడాలనుకుంటున్నారో అలాంటి థ్రిల్లింగ్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్ని సలార్: పార్ట్ 1: సీజ్ ఫైర్ లో ఉన్నాయి. యాక్షన్ ప్యాక్డ్ మూవీని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నట్లు ట్రైలర్‌లో చెప్పారు. సలార్: పార్ట్ 1: సీజ్ ఫైర్ ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తోంది. ఈ ఏడాది మాస్ మూవీగా ఇది ప్రేక్షకులను మెప్పించనుంది. పాన్ ఇండియా రేంజ్లో బిగ్గెస్ట్ స్టార్ హీరో ప్రభాస్, బిగ్గెస్ట్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలిస్తే సినిమా ఎలా ఉంటుందో అనే దానికి ట్రైలర్ ఓ ఉదాహరణగా కనిపిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్‌తో రూపొందుతోన్న తొలి సినిమా సలార్: పార్ట్ 1: సీజ్ ఫైర్. ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రుతీ హాసన్, జగపతి బాబు, బాబీ సింహ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హై బడ్జెట్, టెక్నికల్ వేల్యూస్ ఉన్న సలార్: పార్ట్ 1: సీజ్ ఫైర్ ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 22న గ్రాండ్ రిలీజ్ అవుతుంది.

## ఆకట్టుకుంటున్న విశాల్ రత్నం టైటిల్

మాస్ హీరో విశాల్ కొత్త సినిమా రత్నం. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి హరి దర్శకత్వం వహించారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం, అలంకార్ ప్యాండన్ సహ నిర్మాతలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విశాల్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్గా నటించారు. ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. తాజాగా ఈ చిత్రం టైటిల్తో పాటుగా, ఫస్ట్ షాట్ టీజర్ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ షాట్ టీజర్ ప్యూర్ గూస్ బంప్స్ స్టఫ్లా అనిపించింది. ఆ బ్యాక్ డ్రాప్, ఆ సెటప్, దేవీ శ్రీ ప్రసాద్ ఇచ్చిన ఆర్ఆర్, కత్తితో తల నరికేయడం, విశాల్ మాస్ అవతారం ఇలా అన్నీ కలిసి ఈ ఫస్ట్ షాట్ టీజర్ను అద్భుతం అనేలా చేశాయి. కన్నీరే నెత్తురు చిందగా.. క్రోదమే రుధి రం చిమ్మగా.. ఆగ్రహమే అరుణధారగా.. రణరంగమే రక్తపు ఏరుగా అంటూ బ్యాక్ గ్రౌండ్‌లో వచ్చే మాటలు రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తాయి. తలని నరికిన రక్తంతో టైటిల్ పేరు రావడం, ఆ రక్తమే రత్నం అనే టైటిల్గా మారడం మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాకు వివేక్ పాటలు రాశారు. ఎం సుకుమార్ కెమెరామెన్‌గా పని చేశారు.



## ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ మూవీ ఎక్స్‌ట్రార్డినరీగా ఉండబోతుంది



టాలెంటెడ్, ఛరిష్మేటిక్ హీరో నితిన్ కథానాయకుడిగా వక్కంతం దర్శకత్వంలో శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్స్‌పై సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి నిర్మిస్తోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్. డిసెంబర్ 8న రిలీజ్ అవుతున్న చిత్ర యూనిట్ ఓలే ఓలే పాపాయి.. అనే పాటను రిలీజ్ చేసింది. హేరిస్ జైరాజ్ సంగీత సారథ్యంలో ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియా హేమెస్ పాడారు. కాసర్ల శ్యామ్ పాటను రాశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్లో... చిత్ర నిర్మాత ఎమ్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ సినిమాను స్టార్ట్ చేసి ఏడాదిన్నర అవుతుంది. నితిన్, డైరెక్టర్ వక్కంతం వంశీ ఎంతో కష్టపడ్డారు. టైటిల్కి తగ్గట్టు, ప్రేక్షకుల అంచనాలను ధీటుగా సినిమా ఎక్స్ట్రార్డినరీగా ఉంటుంది. ఈ సినిమా కోసం పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణలకు థాంక్స్ అన్నారు. దర్శకుడు వక్కంతం వంశీ మాట్లాడుతూ ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ సినిమా టీజర్, పాటలు, ఇప్పుడు ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ చూసి ప్రేక్షకులు చాలా ఎంజాయ చేశారు. ట్రైలర్‌లోనే సినిమా ఉంటుందా? అని అందరూ అడుగుతున్నారు అన్నారు.

## హాయ్ నాన్న వెరీ క్లీన్ ఎమోషనల్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ మూవీ

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్టైన్మెంట్స్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రలో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై భారీ అంచనాలని పెంచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న ఐదు భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శౌర్యువ్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. మాది వైజాగ్. నాన్న గారు రియల్ ఎస్టేట్ చేస్తుంటారు. అమ్మ గృహిణి. తమ్ముడు, చెల్లి వున్నారు. నాకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు. ఇంట్లో వాళ్ళు మెడిసిన్ చేయమని చెప్పారు. అయితే సినిమాలపై ఇష్టంతో పరిశ్రమలోకి రావడం జరిగింది. కన్నడ, తెలుగు సినిమా జాగ్వార్, అర్జున్ రెడ్డి రీమేక్ ఆదిత్యవర్మ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేశాను. నాలుగేళ్ల క్రితం కథ రాసుకున్నాను. వైర ఎంటర్టైన్మెంట్స్ ప్రొడ్యూసర్స్‌కి చెప్పినవుడు వారికి నచ్చింది. నాని గారికి పరిచయం చేశారు. నానిగారికి చెప్పినవుడు ఆయనకు చాలా నచ్చింది. వెంటనే చేస్తానని చెప్పారు. ఆరునెలల పాటు ప్రీప్రొడక్షన్ వర్క్ జరిగింది. తర్వాత షూటింగ్ మొదలుపెట్టాం. నాని గారికి కథ చెప్పిన తర్వాత ఆయన ఎలాంటి మార్పులు చెప్పలేదు. నేను మా త్రం కొన్ని మార్పులు చేసుకున్నాను.



## ది అన్‌టోల్డ్ స్టోరీ సిల్క్ స్మితగా చంద్రిక రవి



80, 90వ దశకాల్లో గ్లామరస్ తారగా వెలుగొందారు సిల్క్ స్మిత. గ్లామరస్ పాత్రలు, పాటల్లో మెరిసిన ఆమె పీక్ పీరియడ్లో బిగ్గెస్ట్ క్రౌడ్-పుల్లర్‌గా అలరించారు. సిల్క్ స్మిత అసలు పేరు వడ్లపాటి విజయలక్ష్మి. ఆమె జయంతి పురస్కరించుకొని సిల్క్ స్మిత బయోపిక్ను అనౌన్స్ చేశారు దర్శకుడు జయరామ్. ఇటీవల 'వీరసింహారెడ్డి' సినిమాలోని స్పెషల్ సాంగ్లో అలరించిన చంద్రిక రవి సిల్క్ స్మిత క్యారెక్టర్ చేస్తున్నారు. ఎస్టిఆర్ఐ సినిమాస్ పై ఎస్ బి విజయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా వి. మహాస్త్రీ అమృతరాజ్ సమర్పిస్తారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఈ ప్రాజెక్ట్ను ప్రకటించడమే కాకుండా, మేకర్స్ చంద్రిక రవి పాత్రను సిల్క్ స్మితగా పరిచయం చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో అచ్చు సిల్క్ స్మితలానే కనిపించారు చంద్రిక రవి. చీర ధరించి, నుదిటిపై బిందీ, సొగసైన కళ్ళుతో గోళ్లు కొరుకుతూ ప్రజెంట్ చేసిన లుక్ లో సిల్క్ స్మితలా ప్రేక్షకులని మురిపించారు చంద్రిక రవి. ఆమె కుటుంబ సభ్యుల ఆశీర్వాదంతో, మేకర్స్ సిల్క్ స్మిత 'ది అన్టోల్డ్ స్టోరీ'ని ప్రపంచానికి చెప్పనున్నారు. సినిమా రెగ్యులర్ షూట్ త్వరలో ప్రారంభమవు తుంది. ఈ చిత్రాన్ని 2024లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.

## మెమొరీస్ మ్యూజిక్ వీడియో



నారాయణ అండ్ కో చిత్రం తర్వాత ప్రముఖ యువ నటుడు సుధాకర్ కోమాకుల 'మెమొరీస్' అనే బహుభాషా మ్యూజిక్ వీడియోతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సాంగ్‌ని సుధాకర్ తన సొంత బ్యానర్ సుఖ మీడియాలో నిర్మించారు. యుఎస్ఎలో శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో ఈ పాటని రియల్ వరల్డ్ ఫుటేజ్, 2డి యానిమేషన్ తో కలిపి చిత్రీకరించారు. 'మెమొరీస్' వీడియో సాంగ్ ని ఐదు భాషల్లో నిర్రితి వైబ్స్ యూట్యూబ్ వేదికపై రిలీజ్ అయింది. అందులో భాగంగా సాంగ్ టీజర్ ను విడుదల చేశారు. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ నిర్రితి వైబ్స్ వారు ఫ్యాన్సీ రేటుకు ఈ సాంగ్ రైట్స్ ను సొంతం చేసుకోవడం విశేషం. వర్ధమాన ఫిలిం మేకర్ అన్వేష్ భాష్యం దర్శకత్వంలో ఈ సాంగ్ తెరకె క్కింది. గతంలో అన్వేష్ సైమా అవార్డ్సులో నామి నేట్ అయిన 'చోటు' అనే షార్ట్ ఫిలింకి కాన్సెప్ట్ రైటర్‌గా.. సోని మ్యూజిక్ లో విడుదలైన మరో షార్ట్ ఫిలిం 'మనోహరం'కి రైటర్‌గా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు.

## పిండం ప్రేక్షకులను అలరిస్తుంది



ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకు డిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలలో వేగం పెంచింది. నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి విలేఖర్లతో ముచ్చటించి చిత్ర విశేషాలను పంచుకున్నారు. నా పేరు యశ్వంత్. నాకు యూఎ స్‌లో ఐటీ కంపెనీలు ఉన్నాయి. ఎప్పటినుంచో సినిమా చేయాలని ఉంది. ఓ మంచి కథతో సినిమా చేద్దామని ఇండియాకి వచ్చాము. మొదట వేరే కథ చేద్దామనుకున్నాం. అయితే దర్శకుడికి అనుకోకుండా ఈ కథ ఆలోచన వచ్చింది. వారం రోజుల్లోనే కథ పూర్తి చేసి, పిండం అనే టైటిల్ చెప్పారు. మీ అందరి లాగానే మేము కూడా మొదట టైటిల్ విని ఆశ్చర్యపోయాము. అయితే ఒక జీవి జన్మించాలంటే పిండం నుంచే రావాలి. మరణం తర్వాత పిండమే పెడతారు. జననంలోనూ, మరణంలోనూ ఉంటుంది కాబట్టి పిండం టైటిల్ పెట్టడంలో తప్పేముంది? సినిమా చూసిన తరువాత ప్రేక్షకులకి కూడా మనం ఈ టైటిల్ ఎందుకు పెట్టామో అర్థమవుతుందని దర్శకుడు చెప్పారు. కథ ఓకే అనుకున్నాక పనులన్నీ చకచకా జరిగిపోయాయి. జూన్ లో షూటింగ్ ప్రారంభమైంది. సెప్టెంబర్‌కి షూటింగ్ పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టాము. దర్శకుడు నాకు మంచి స్నేహితుడు. వ్యాపారాల్లో కూడా భాగస్వామిగా ఉన్నాడు. అతను మంచి బిజినెస్ మేన్, అలాగే మంచి దర్శకుడు కూడా. ఇది చాలా అద్భుతమైన కథ. ఇది ప్రస్తుతం, 1990 లలో, 1930 లలో ఇలా మూడు కాలాలలో జరిగే కథ.

## అథర్వను ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్



క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ సినిమాలో క్లూస్ టీం ప్రాధాన్యతను చూపిస్తూ తెరకెక్కించిన చిత్రం అథర్వ. కార్తీక్ రాజు, సిమ్రన్‌చౌదరి, ఐరాలు హీరో హీరోయిన్లుగా నటించిన ఈ మూవీని మహేష్ రెడ్డి తెరకెక్కించారు. ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూ యమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై సుభాష్ నూతలపాటి నిర్మించారు. ఈ చిత్రం డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రశంసలను అందుకుంది. ఈ మూవీ సక్సెస్ మీట్ను నిర్వహించారు. ఈ ఈవెంట్లో హీరో కార్తీక్ రాజు మాట్లాడుతూ.. అథర్వ చిత్రానికి ఫుల్ పాజిటివ్ రిపోర్టులు వచ్చాయి. చాలా చోట్ల హౌజ్ ఫుల్స్ కనిపించాయి. మొదటి రోజే ఇంత మంచి ఆదరణ రావడంతో మేం పడ్డ కష్టాన్ని మర్చిపోయాం. ఏ ఒక్కరూ కూడా చెడ్డ సినిమా అని చెప్పడం లేదు.



కియారా

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044